01ATP29F_01ATP29F.qxd 29-01-2026 PM 11:22 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 30 జనవరి 2026 పేజీలు : 04

జిల్లా గ్రంథాలయ వార్షిక అంచనా సుమారు రూ.33.18 కోట్లకు ఆమోదం

సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురము న్యూటౌన్, జనవరి 29 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురము జిల్లా గ్రంథాలయాలకు చెందిన 2026-27 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించిన వార్షిక బడ్జెట్ సర్వసభ్య సమావేశములో సంవత్సరమునకు అంచనా సుమారు 33.18 కోట్ల రూపాయలకు ఆమోదం పొందబడింది. ఉమ్మడి అనంతపురము జిల్లా గ్రంథాలయ సంస్థ, అనంతపురము నందు ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ గౌరవఅధ్యక్షులైన బి.వెంకటనారాయణ(వడ్డే వెంకట్), కార్యదర్శి పి.రమ ఆధ్వర్యంలో 2026-27 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించిన వార్షిక బడ్జెట్ సర్వసభ్య సమావేశము గురువారం నిర్వహించారు. సర్వసభ్య సమావేశమునకు సభ్యులైన జిల్లా ఉప విద్యా శాఖా అధికారి శ్రీనివాసరావ్, జిల్లా పంచాయతీ అధికారి నాగరాజునాయుడు, వయోజన విద్య ఉప సంచాలకులు ఎస్.వెంకటేశ్వర్లు మరియు సమాచార పౌర సంబంధాల శాఖ సభ్యులు హాజరైనారు. 2026-27 ఆర్థిక సంవత్సరమునకు రూ. 33,18,60,528/ (అక్షరాలా ముప్పై మూడు కోట్ల పద్దెనిమిది లక్షల అరవై వాలా ఐదు వందల ఇరవై ఎనిమిది)లు ఖర్చు కాగలదని అంచనా వేయడమైనది. ఇందులో సిబ్బందికి, సర్వీస్ మరియు ఫామిలి పెన్షన్ కు మరియు పొరుగు సేవల సిబ్బంది జీత భత్యముల కొరకు రూ.18,21,08,650/ లు రాజా రామ్ మోహన్ రాయ్ కలకత్తా వారి ఖర్చులు రూ. 25,50,000/ మరియు గ్రంథాలయాలకు అభివృద్ధి కొరకు అవసరమైన ఖర్చులకు సుమారు రూ. 14,72,01,878/లు ఖర్చు కాగలదని అంచనాలు వేసి బడ్జెట్ ను తయారుచేయడం జరిగిందని, రూపొందించిన ఈ బడ్జెట్ కు గౌరవ సభ్యులందురూ సానుకూలముగా స్పందించి వారి ఆమోదమును తెలియపరచియున్నారని ఉమ్మడి అనంతపురము జిల్లా అధ్యక్షులు బి.వెంకటనారాయణ(వడ్డే వెంకట్) తెలిపారు. ఈ సమావేశమునకు కార్యాలయ సీనియర్ ఆసిస్టంట్ ఆర్.ఎస్. రాజు, జూనియర్ అసిస్టెంట్ హెచ్. రామాంజనమ్మ మరియు ఉప గ్రంథాలయాధికారి పి.కమ్మన్న హాజరయ్యారు.

ప్రైవేటు స్కూల్ బస్సుల తనిఖీల్లో రవాణా శాఖాధికారులు విఫలం

- ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా పట్టించుకోని అధికారులు

తాడిపత్రిఅర్బన్, జనవరి 29 ప్రభాతవార్త

ప్రైవేటు స్కూల్ బస్సులు తరుచూ ప్రమాదాలకు గురవుతున్నా అధికారులు సరిగా పట్టించుకోవడంలేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తాడిపత్రి ప్రాంతంలో దాదాపు 60 ప్రైవేటు పాఠశాలలు, ఒక అగ్రికల్చర్ కళాశాల, రెండు ఇంజనీరింగ్ కళాశాలలు వున్నాయి. ఆయా పాఠశాలలు, కళాశాలలకు నిరంతరం దాదాపు 40 నుండి 50 బస్సుల్లో విద్యార్థులను ఎక్కించుకుని ఆయా పాఠశాలలు, కళాశాలలకు తీసుకెళుతుంటారు. సాయంత్రం పాఠశాలలు, కళాశాలలు ముగిసిన తరువాత విద్యార్థులను వారి గమ్యస్థానాలకు బస్సుల ద్వారా చేరుస్తుంటారు. ప్రైవేటు పాఠశాలల బస్సులతో పాటు ఆర్టీసి బస్సులు బడిబస్సు పేరుతో విద్యార్థులను వారి స్వస్థలాలకు తీసుకెళుతుంటారు. ఇటీవల కాలంలో తాడిపత్రి ప్రాంతంలోని పుట్లూరు మండలంలో రెండు స్కూల్ బస్సులు ప్రమాదానికి గురయ్యాయి. గత మూడు నెలల క్రితం ఆర్టీసి బస్సు విద్యార్థులతో పుట్లూరు మోడల్ స్కూల్ నుండి చింతకుంట వైపు వస్తుండగా పంట చేలల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో విద్యార్థులు స్వల్పగాయాలతో బయటపడ్డారు. బస్సు కండీషన్ సరిగా లేకపోవడంతో ప్రమాదం జరిగిందని అప్పట్లో పెద్దఎత్తున ప్రజలు చర్చించుకున్నారు. బుధవారం తాడిపత్రి పట్టణానికి చెందిన గ్లోబల్ స్కూల్ బస్సు చింతకుంట వద్ద అగ్నికి ఆహుతైంది. విద్యార్థులను వారి గ్రామాల్లో వదిలి తిరిగి వస్తున్న సమయంలో ప్రమాదం చోటు చేసుకోవడంతో పెనుప్రమాదం తప్పింది. ఈ సంఘటనలో విద్యార్థులు లేకపోవడంతో పాటు డ్రైవర్ అప్రమత్తంగా వుండడంతో ప్రాణనష్టం సంభవించలేదు. బస్సులో బ్యాటరీ నుండి వచ్చే వైర్లు సరిగా లేకపోవడం వల్ల షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు వ్యాపించి అగ్ని ప్రమాదం జరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. నిరంతరం వందలాది మంది విద్యార్థులను తరలించే ప్రైవేటు పాఠశాలల బస్సులను అధికారులు పాఠశాలలు ప్రారంభ సమయంలో మాత్రమే తనిఖీలు చేసి ఫిట్నెస్ సర్టిఫికెట్ మంజూరు చేసి చేతులు దులుపుకుంటున్నారు. తరువాత బస్సులను తనిఖీలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చాలా పాఠశాలల బస్సుల్లో కెపాసిటికి మించి విద్యార్థులను తరలిస్తున్నారన్న ఆరోపణలు వున్నాయి. అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేసి బస్సు కండీషన్‌తో పాటు విద్యార్థులను అధిక సంఖ్యలో తరలించకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో తనిఖీలు చేపట్టి ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు పేర్కొంటున్నారు.

తిరుమల లడ్డు కల్తీ దోషులను చట్టపరంగా శిక్షించాలి

- తప్పుచేసి బకాయించడం వైసిపికి అలవాటే
- విప్ కాలవ డిమాండ్

విలేకరులతో మాట్లాడుతున్న కాల్వ శ్రీనివాసులు

రాయదుర్గం జనవరి 29 ప్రభాతవార్త

ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ప్రాముఖ్యత కలిగిన తిరుమల లడ్డును కల్తీ చేసి, కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసిన వైసీపీ దొంగలను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. రాయదుర్గం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, వెంకటేశ్వర స్వామి పవిత్రతను వైసీపీ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని ధ్వజమెత్తారు. వైసీపీ నాయకులు స్వామి పాదాల చెంత అనేక పాపాలకు ఒడిగట్టారని విమర్శించారు. వెంకటేశ్వర స్వామిపై విశ్వాసం, భక్తిలేని భూమన కరుణాకర్ రెడ్డి, వై వి సుబ్బారెడ్డి లాంటి వారిని చైర్మన్లుగా నియమించి సామాన్యుల భక్తి భావాలను జగన్ మోహన్ రెడ్డి తీవ్రంగా గాయపరిచారన్నారు. భక్తులు అత్యంత పవిత్రంగా భావించే లడ్డు ప్రసాదాన్ని కల్తీ నెయ్యితో తయారు చేయించి వారి భక్తి విశ్వాసాలతో ఆడుకున్నారని ఆరోపించారు. 1.61 లక్షల కిలోల నెయ్యి సరఫరా జరగ్గా అందులో 60లక్షల కిలోలు కల్తీ జరిగినట్లు సిట్ స్పష్టం చేసిందన్నారు. అందులో దాదాపు 20కోట్ల లడ్డూలు తయారైనట్లు ఓ అంచన అన్నారు. కల్తీ నెయ్యితో నాసిరకం, తక్కువ తూకం ఉన్న లడ్డులను తయారు చేయించినట్లు దర్యాప్తు సంస్థ విచారణలో తేలిందన్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థ పరిశీలనలో ఈ విషయాలు స్పష్టంగా బయటపడ్డ జగన్ పార్టీ నేతలు ఇంకా బుకాయిస్తుండడం సిగ్గుచేటన్నారు. కల్తీ వ్యవహారాన్ని నిఘా సంస్థ నిగ్గు తేల్చినా, ఏ తప్పు జరగలేదన్నట్లు వారు సమర్థించుకోవడం అత్యంత దుర్మార్గం, దురదృష్టకరమన్నారు. నెయ్యి సరఫరాకు రూపొందించిన నియమ నిబంధనలను ఉద్దేశపూర్వకంగా కమిషన్ల కోసం సవరించి అనర్హుల ద్వారా సరఫరా చేయించారన్నారు. దాంతో హవాలా రూపంలో రూ.12.55కోట్లు వైసిపి పెద్దలకు అందాయని సిట్ నివేదిక పేర్కొందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కొట్లాది మంది ఆరాధ్య దైవమైన తిరుపతి వెంకటేశ్వర స్వామి ప్రసాదాన్ని కల్తీ చేసిన వైసిపి దోషులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కాలవ డిమాండ్ చేశారు.

రాయలసీమ సస్యశ్యామలం కావాలి

- దత్త పీఠం ఆధ్వర్యంలో భారీగా వన మహోత్సవం
- బొమ్మపర్తి జయలక్ష్మి పురంలో చెట్లు నాటిన శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ, శ్రీ విజయానంద తీర్థ స్వామీజీదత్త
- క్రియా యోగాతో ఆరోగ్యం
- జయలక్ష్మి పురంలో దత్త క్రియాయోగ తరగతులు ప్రారంభం

భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేస్తున్న గణపతి సచ్చిదానంద స్వామి

వనమోత్సవంలో భాగంగా మొక్కలు నాటి నీళ్లు పోస్తున్న దత్త పీఠం పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామి

అనంతపురం, జనవరి 29, (ప్రభాతవార్త బ్యూరో)

రాయలసీమను సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా దత్తపీఠం అనంతపురం జిల్లాలోని రాప్తాడు మండలంలో గల జయలక్ష్మి పురం బొమ్మపర్తి నందు దత్త వనమోత్సవాన్ని నిర్వహించడం జరుగుతున్నదని, ఈ కార్యక్రమం ద్వారా వర్షాలు పెద్ద ఎత్తున కురుస్తాయని మైసూర్ లోని దత్త పీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు. రాప్తాడు మండలం బొమ్మపర్తి జయలక్ష్మి పురం గ్రామంలో దత్త వనమోత్సవం కార్యక్రమం దత్తవనం చెట్లు నాటే కార్యక్రమాన్ని గురువారం దత్తపీఠం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మైసూరు దత్త పీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ, దత్తపీఠం ఉత్తరాధికారి శ్రీ శ్రీ విజయానంద తీర్థ స్వామీజీ తదితరులు పాల్గొని చెట్లు నాటారు. అనంతపురం జిల్లా కరువు నుంచి కాపాడాలన్నదే లక్ష్యం అని ఈ ప్రాంతంలో వర్షాలు కురిసి రైతుల ఆనందంగా ఉండాలన్నదే దత్తపీఠం లక్ష్యం అని జయలక్ష్మి పురం బొమ్మ పరిధిలో 100 ఎకరాల్లో చెట్లు నాటే కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఇక్కడ ప్రజలకు వర్షాలు కురవడంతో పాటు ఆరోగ్యంగా ఉండాలన్నదే తమ ధ్యేయమని తన సొంత గ్రామంలో ఇది చేయాలని సంకల్పించామని శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు. అనంతపురం జిల్లా జిల్లాలో ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలని చెట్లు సంరక్షించాల్సిన బాధ్యత కూడా ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నేటి యువత ముఖ్యంగా మన రాయలసీమలో పెద్ద ఎత్తున చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించడం ద్వారా రాయలసీమలో మంచి వర్షాలు కురిసే అవకాశం ఉందని శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు. అదేవిధంగా ఈరోజు జయలక్ష్మి పురంలో దత్త క్రియాయోగ తరగతులను ప్రారంభించామని దీని ద్వారా ఆరోగ్యం సిద్ధిస్తుందని నేటి ప్రపంచంలో యోగా లో ప్రతి ఒక్కరూ భాగస్వామిగా కావాల్సిన అవసరం ఉందని చెప్పారు. యోగా ద్వారా అన్ని ఆరోగ్యానికి శక్తిని ఇస్తుందని శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు. దత్తపీఠం ఉత్తరాధికారి శ్రీశ్రీశ్రీ విజయానంద తీర్థ స్వామీజీ మాట్లాడుతూ దత్తపీఠం ఆధ్వర్యంలో జయలక్ష్మి పురం బొమ్మ పరిధిలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా దత్త క్రియాయోగ తరగతులను జయలక్ష్మి పురంలో నిర్వహించడం జరిగిందని చెప్పారు .రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చినవారు ఈ కార్యక్రమంలో 500 మందికి ఇక్కడ దత్త క్రియ యోగ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు .ఇక్కడ ఇచ్చిన పొందిన వారు ఆయా ప్రాంతాల్లో ఆయా జిల్లాలలో దత్త పీఠం ఆధ్వర్యంలో యోగ నిర్వహించి ప్రజలందరికీ ఆరోగ్యం ఇవ్వాలన్నదే దత్తపీఠం లక్ష్యమని శ్రీ విజయానంద తీర్థ స్వామీజీ అన్నారు. గురువారం సాయంత్రం దత్త భక్తులకు స్వామీజీ దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రత్యక్ష దైవం శిరిడి సాయి సినిమా షిరిడి సాయిబాబా పాత్రధారి మచ్చా రామలింగారెడ్డి కుటుంబ సమేతంగా స్వామీజీని దర్శించుకుని ఆశీస్సులు తీసుకున్నారు.మైసూరు దత్తపీఠం నుంచి ట్రస్ట్ సభ్యులు శ్రీనాథ్ స్వామీజీ, ట్రస్టు సభ్యులు నారాయణ శర్మ ,నాయుడుతదితరులు పాల్గొన్నారు స్వామీజీ మూడు రోజులపాటు జయలక్ష్మి పురంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు జయలక్ష్మి మాత ఆరాధోత్సవం ఫిబ్రవరి ఒకటో తారీఖున ఆదివారం పెద్ద ఎత్తున నిర్వహించడానికి దత్త పీఠం ఏర్పాట్లు చేస్తోంది. శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ప్రతిరోజు ఉదయం సాయంత్రం భక్తులకు దర్శనమిచ్చి భక్తులను ఉద్దేశించి మాట్లాడుతారు అని ట్రస్ట్ వర్గాలు తెలిపాయి.

ఎబిసి సెంటర్‌ను పరిశీలించిన సిడిఎంఏ సంపత్‌కుమార్

కంపోస్ట్ యార్డులో ఏ బి సి సెంటర్ ను పరిశీలిస్తున్న సి డి ఎం ఎ సంపత్ కుమార్, కమిషనర్ బాలస్వామి తదితరులు

అనంతపురం, జనవరి 29 ప్రభాతవార్త

స్థానిక కంపోస్ట్ యార్డులో కుక్కల ఆపరేషన్ కేంద్రాన్ని (ఎబిసి) గురువారం మున్సిపల్ డైరెక్టర్ సంపత్‌కుమార్ (ఐఎఎస్) సందర్శించారు. అదే విధంగా చెత్త తరలింపు ప్రక్రియను పరిశీలించారు. రెండు రోజులు పర్యటన నిమిత్తం జిల్లా కేంద్రానికి చేరుకున్న ఆయన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామితో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్, పారిశుద్ధ్య విభాగపు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి తాగి..గుమ్మనూరు పేరుతో యాగి..!

- యాడికి కోనలో గంజాయి బ్యాచ్ అలజడి
- పోలీసుల అదుపులో ఇద్దరు నిందితులు
- సంఘటన తీరు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు
- వివరణ ఇచ్చుకున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్

పోలీసులు స్వాధీనం చేసుకున్న వాహనం (ఇఎన్‌సెట్లో) ఎమ్మెల్యే గుమ్మనూరు పేరుతో వాహనానికి అతికించిన కాలం చెల్లిన స్టిక్కర్

పోలీసులను ప్రాధేయపడుతున్న రౌడీషీటరు అజయ్ రాజ్

పోలీసు వాహనంలోకి ఎక్కుతున్న ఆదిత్యవర్మ

యాడికి(తాడిపత్రి), జనవరి 29, ప్రభాతవార్త

గుత్తి ఆర్ఎస్‌కు చెందిన రౌడీషీటరు అజయ్‌రాజ్ స్నేహితుల బృందం బుధవారం రాత్రి కోనుప్పలపాడు సమీపంలోని కోన రామలింగేశ్వరుని ఆలయ ఆవరణంలో అలజడి సృష్టించారు. ఆలయానికి సమీపంలో అజయ్‌రాజ్, ఆదిత్యవర్మలతో పాటు మరో అయిదుగురు కలసి గంజాయి తాగి, పంది మాంసం తిని నీటి గుండంలోకి దిగి నానా యాగీ చేస్తుండగా అక్కడే సేదతీరుతున్న శివస్వాములు అడ్డు చెప్పారు. దీంతో శివస్వాములపై ఆ అల్లరిమూక ఆగ్రహం వ్యక్తం చేస్తూ దాడికి ప్రయత్నించడంతో వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే కోనుప్పలపాడు పికెట్‌లో ఉన్న రాముడు అనే కానిస్టేబుల్ సంఘటనా స్థలానికి చేరుకొని వారిని వారించే ప్రయత్నం చేశాడు. అయినా లెక్కచేయకుండా తాము వచ్చిన వాహనంలోకి ఎక్కి నిర్లక్ష్యంగా నడుపుతూ కోనుప్పలపాడు వైపు పరిగెత్తించారు. సదరు విషయాన్ని సీఐ శ్రీనివాసులుకి చేరవేయడంతో మరికొంత మంది సిబ్బందిని పంపించి గ్రామస్థుల సహకారంతో ఆ అల్లరి మూకను అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయినా ఆపకుండా యాడికి వైపు అతివేగంగా వాహనాన్ని నడుపుతూ వస్తుండటంతో యాడికిలోని కోనరోడ్డులో మరి కొంత మంది పోలీసు సిబ్బంది వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ హడావుడిలో ఈ బృందంలోని అయిదుగురు ఎక్కడో తప్పించుకోగా ఇద్దరు మాత్రమే పోలీసులకు చిక్కారు. అల్లరి మూకలు ప్రయాణించిన వాహనానికి గుంతకల్లు ఎమ్మెల్యేకు చెందిన కాలం చెల్లిన ఎమ్మెల్యే హోదా స్టిక్కరు ఉండటంతో ఈ సంఘటనా చిత్రాలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టాయి. గుమ్మనూరుకు, గంజాయి బ్యాచ్‌కు అనుబంధం అంటగడుతూ వార్తలు వెలువడటంతో..వారికి తనకు ఎలాంటి సంబంధం లేదంటూ వివరణ ఇస్తూ గుమ్మనూరు జయరామ్ వీడియో విడుదల చేయాల్సి వచ్చింది. 2025 డిసెంబరుతోనే ఆ స్టిక్కరుకు పరిమితి దాటిపోయిందని, తన వెంట తిరిగే ఓ అనుచరుడికి చెందిన ఆ వాహనాన్ని మరొకరికి విక్రయించినప్పుడు ఆ స్టిక్కరును తొలగించకపోవడంతో ఈ గందరగోళం ఏర్పడిందని ఆయన వివరణ ఇచ్చారు. ఆ రౌడీషీటరుకు, తెదేపాకు ఎలాంటి సంబంధం లేదని, పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చి అతని నుంచి నిజానిజాలు రాబట్టాలని ఆయన కోరారు. ఇంత హడావుడి చోటు చేసుకోవడంతో యాడికి పోలీసుల అదుపులో ఉన్న ఇద్దరు నిందితులు అజయరాజ్, ఆదిత్య వర్మలను ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి, సీఐ శ్రీనివాసులు గురువారం లోతుగా విచరించారు. అనంతరం వారిని ఎస్పీ కార్యాలయానికి తరలించి విచారిస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి ఈ సంఘటన గురువారం గుంతకల్లు, తాడిపత్రి నియోజక వర్గాల్లోనూ, సామాజిక మాధ్యమాల్లోనూ తీవ్ర చర్చనీయాంశంగా మారడం విశేషం.

రఘువీరా రెడ్డి గాంధీ సందేశ యాత్రలో సందడి

పాదయాత్రలో తండ్రి బాటలో అమిత్, అమృత!

గాంధీజీ సందేశ పాదయాత్రలో తండ్రి రఘువీరారెడ్డి తో కలిసి కూతురు అమిత్ అమృత.

మడకశిర టౌన్ జనవరి 29 ప్రభాతవార్త

మాజీ మంత్రి డాక్టర్ రఘువీరా రెడ్డి చేపట్టిన గాంధీ సందేశ యాత్ర పరిగిలో ఉత్సాహంగా సాగించారు.గురువారం రెండవ రోజు పాదయాత్రలో బుల్లసముద్రం గ్రామం నుండి గాంధీజీ సందేశ యాత్రలో ఒక ప్రత్యేకత సంతరించుకుంది. తన తండ్రి ఆశయ సాధన కోసం చేస్తున్న ఈ పాదయాత్రకు మద్దతుగా ఆయన కుమారుడు అమిత్ రఘువీర్, కుమార్తె అమృత రఘువీర్ తరలివచ్చారు. పరిగి మండల కేంద్రంలో తండ్రితో కలిసి అడుగులో అడుగు వేస్తూ వారు యాత్రలో పాల్గొన్నారు. గాంధీజీ శాంతి సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో తండ్రికి అండగా నిలిచారు. కుటుంబ సభ్యులు కూడా యాత్రలో పాలుపంచుకోవడంతో కార్యకర్తల్లో మరియు అభిమానుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. ఈ యాత్రలో నాయకులు. కార్యకర్తలు. మహిళలు తదితరులు పాల్గొన్నారు.

చెరువును చెరపట్టి మట్టిని కొల్లగొట్టి...

శెట్టూరు, జనవరి 29 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శెట్టూరు చెరువులోగత రెండు రోజుల నుంచి అక్రమంగా మట్టిని దోచేస్తున్నారు.పట్ట పగలే పోలీస్ స్టేషన్ ముందు ఉన్న ప్రధాన రహదారి మీదే మట్టిని అక్రమ రవాణా జరుగుతోంది.చర్యలు తీసుకోవాల్సిన జలవనరులు,రెవెన్యూ శాఖ అధికారులు అటువైపు కన్నెత్తిచూడటం లేదని ఆగ్రామప్రజలు రైతులు ఆరోపించారు.ఒకవేళ ప్రభుత్వంనీరు నిలువ చేయడానికి అనుమతులు మంజూరు చేసిననిర్ణీత మొత్తం లోనే తవ్వకాలు చేయాలి.అందుకు భిన్నంగా ఇక్కడ జరగటం పై ప్రజలు, రైతుల నుంచితీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అయితే మండల అధికారులకు మాత్రం చర్యలు చేపట్టడంలో నిర్లక్ష్యం చేస్తున్నారనిమండల ప్రజలు పలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెరువు మట్టిని అక్రమంగా తరలిస్తున్న అక్రమార్కులపై చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరారు. ఈ విషయం పై తహసీల్దార్ ఈశ్వరమ్మను వివరణ కోరగా.... అక్రమంగా చెరువు మట్టిని తరలిస్తున్న వారిపై చర్యలు చేపట్టి అక్రమంగా తరలించకుండా చూస్తామని తహసీల్దార్ తెలిపారు.

- అక్రమార్కులకు అడ్డు ఎవరు
- రైతు పొలాలకా లేక ఇటుక బట్టీలకా
- నిద్రమత్తులో సంబంధిత అధికారులు

చెరువు మట్టిని అక్రమంగా ట్రాక్టర్‌తో తరలిస్తున్న దృశ్యం

హిందూపురానికి విద్యుత్ కాంతులు

రూ. 5 కోట్ల పనులను ప్రారంభించిన చైర్మన్

హిందూపురం టౌన్ జనవరి 29 ప్రభాతవార్త

భూమి పూజ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్, అధికారులు.

హిందూపురం పట్టణంలో విద్యుత్ వ్యవస్థను పూర్తిగా ఆధునీకరించేందుకు ఎమ్మెల్యే బాలయ్య 5 కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం నుండి విడుదల చేయించారు. ఇందులో భాగంగా గురువారం ముదిరెడ్డి పల్లిలో హిందూపురం మున్సిపల్ చైర్పర్సన్ భూమి పూజ నిర్వహించి పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్ మాట్లాడుతూ హిందూపురం పట్టణంలోని ముద్దిరెడ్డిపల్లి, సింగిరెడ్డిపల్లి, మేలాపురం, కోట్నూరు, కొల్లకుంట ప్రాంతాలలో విద్యుతీకరణ పనులు జరుగుతాయని స్తంభాలు, వైర్లు ఏర్పాటు చేయుటకు భూమి పూజ నిర్వహించడం సంతోషించేదగ్గ విషయమని అన్నారు. పనులు అత్యంత వేగంగా పూర్తి చేస్తామని, లో వోల్టేజ్ సమస్యలు లేకుండా పట్టణాన్ని వెలుగులమయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడి నాగన్న, ఏఈ మహేష్, లక్ష్మీ, శ్రీకాంత్ రెడ్డి, బాలాజీ, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడొద్దు

అసాంఘిక శక్తులపై డ్రోన్ నిఘా ఉంచండి

వార్షిక తనిఖీలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

హిందూపురం టౌన్ జనవరి 29 ప్రభాతవార్త

శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ పడొద్దు అని సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అన్నారు. వార్షిక తనిఖీలలో భాగంగా గురువారం హిందూపురం పట్టణం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ను తనిఖీ చేశారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ స్టేషన్లో రికార్డులు పరిశీలించి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్ తో

సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పి

పాటు పరిసరాలను పరిశీలించి లాకప్ గదులు, మహిళా హెల్పెక్స్, కంప్యూటర్ రూములను పరిశీలించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ చేయాలని తెలిపారు రాత్రి వేళల్లో పట్టణంలో గస్తీలు పెంచి చోరీలకు అడ్డుకట్ట వేయాలని తెలిపారు. డ్రోన్ కెమెరాలతో అసాంఘిక శక్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. బాధితులు స్టేషన్కు వచ్చినప్పుడు వారి సమస్యకు పరిష్కారం చూపాలని అదే పోలీస్ వీధి అని అన్నారు. గంజాయి పేకాట వంటి వాటిపై దృష్టి సారించి ఎప్పటికప్పుడు వాటిని అరికట్టాలని తెలిపారు. సైబర్ నేరాలతోపాటు మహిళా చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎస్పీ వెంట హిందూపురం డి.ఎస్.పి కెవి మహేష్, సిఐ కరీం, సిసి చిరంజీవి, ఎస్సైలు సిబ్బంది ఉన్నారు.

ఘనంగా రాజగోపాల్ జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేస్తున్న కన్వీనర్ మండల నాయకులు

బ్రహ్మసముద్రం జనవరి 29 ప్రభాతవార్త

మండల కేంద్రం నందు శాసన సభ్యులు అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాలమేరకు ముత్తినేని రాజగోపాల్ జన్మదినవేడుకలను టిడిపి మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం రాజగోపాల్ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు గురువారం నిర్వహించారు.మండల పార్టీ అధ్యక్షులు పాల బండ్ల శ్రీరాములు ఆధ్వర్యంలో టీడీపీ మండల నాయకులకు కార్యకర్తలు కు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యుదయం కోసం తన సంపాదనలో కొంత భాగం పేద విద్యార్థుల చదువుల కోసం మరియు రైతన్నల కుటుంబాలకు ఆర్థికసహాయం చేస్తూ పేద ఇంటి ఆడబిడ్డ పెళ్లి అంటే తన ప్రాణ స్నేహితుడు గౌరవ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుతో కలిసి ఎంతో మంది ఆడబిడ్డల పెళ్లిళ్లకుఆర్థిక సహాయం చేసి ఎస్ ఆర్ సి ట్రస్ట్ ద్వారా ఎన్నో గుడులకు, బడులకు ఆర్థిక సహాయం చేసి స్నేహితుడు అడిగిన వెంటనే గ్రామాలలో యస్ ఆర్ సి కన్స్ట్రక్షన్ డెవలప్మెంట్ ద్వారా అనేక కార్యక్రమాలను నిర్వహించారని అన్నారుఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఒంటెలను రక్షించిన హిందూ ధర్మ రక్షకులు

హిందూపురం జనవరి 29 ప్రభాతవార్త

హిందూపురం లో కొద్ది రోజుల క్రితం అక్రమ రవాణా అవుతున్న 5 ఒంటెలను గుర్తించిన హిందూ ధర్మ పరిరక్షకులు, వాటిని రక్షించి పట్టణంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంగణానికి తరలించారు. అక్కడ వాటికి అవసరమైన సంరక్షణను అందించి అనంతరం గురువారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో 8 వీలర్ లారీలో రాజస్థాన్లోని ఒంటెల సంరక్షణ కేంద్రానికి పంపించారు. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ పరిరక్షకులు గౌతమ్ శర్మ, చారుకీర్తి, ప్రకాష్, బేక్రీ జనార్దన్, మల్లి, ఠాగూర్ పాల్గొన్నారు. మూగజీవాల ప్రాణాలను కాపాడి, వాటిని సురక్షితంగా సొంత రాష్ట్రానికి చేర్చడంలో సహకరించిన అందరినీ స్థానికులు అభినందిస్తున్నారు.

ఒంటెలను తరలిస్తున్న దృశ్యం

ప్రగతి కేంద్రాలుగా గ్రామ పంచాయతీ కార్యాలయాలు

డిపిఓ నాగరాజు నాయుడు

కళ్యాణదుర్గం రూరల్ జనవరి 29 ప్రభాతవార్త

శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న డిపిఓ

ప్రగతి కేంద్రాలుగా గ్రామపంచాయతీ కార్యాలయాలు ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ) నాగరాజు నాయుడు పేర్కొన్నారు ఆయన కళ్యాణదుర్గం డిడిఓ కార్యాలయం నందు గురువారం నిర్వహించిన పంచాయితీ కార్యదర్శుల ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీ పరిధిలోని విధుల నిర్వహణ పిడిఓ ల బాధ్యతలను గురించి వివరించారు గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారులుగా ఉన్న గ్రామ కార్యదర్శులు అందరూ విధి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదన్నారు గ్రామపంచాయతీ ఆదాయ వనరుల సమీకరణలో ఇంటి పన్ను వసూళ్లు చింత చెట్ల ఫల సాయం వారపు సంత వేలం పాటలు తదితరములైన అన్నింటినీ సక్రమంగా నిర్వహించి పంచాయతీలకు సంపద సమకూర్చాలన్నారు అలాగే గ్రామాలలో పారిశుద్ధం తాగునీటి వసతి వీధిదీపాల ఏర్పాట్లులలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు ప్రభుత్వం నుంచి మంజూరయ్యే నిధులను సక్రమంగా వినియోగించాలని ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలన్నారు నిధులు దుర్వినియోగం చేసినట్లయితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు ప్రస్తుతం గ్రామపంచాయతీలను ఆన్ లైన్ వ్యవస్థలోకి తీసుకొస్తున్నామని ప్రతి ఒక్క పనిని పారదర్శకంగా చేపట్టాలని సూచించారు ఈ కార్యక్రమంలో డివిజనల్ అభివృద్ధి అధికారి నాగేశ్వర రావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ కార్యాలయాన్ని ముట్టడిస్తాం..సిపిఎం

డి.హిరేహాళ్ జనవరి 29 ప్రభాతవార్త

మాట్లాడుతున్న సిపిఎం మండల కార్యదర్శి

అన్నదాతలకు న్యాయం చేయకపోతే రైతులతో కలిసి మండల రెవెన్యూ కార్యాలయాన్ని ముట్టడిస్తామని సిపిఎం మండల కార్యదర్శి లోకేష్ హెచ్చరించారు. గురువారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో ఆయన మాట్లాడుతు స్టోన్ క్రషర్స్ నుండి వెలువడే కాలుష్యం వల్ల పంటలు పంటలు చేతికందక నష్టపోతున్న రైతులకు న్యాయం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి డిమాండ్ చేశారు. మండల పరిధిలోని మురడి, సోమలాపురం లక్ష్మీపురం, లింగంపల్లి తదితర గ్రామాల సమీపంలో గల స్టోన్ క్రషర్స్ నుండి వెలువడుతున్న కాలుష్యం ఆయా గ్రామాలలోని రైతుల పండిస్తున్న పంటలపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. ఆయా గ్రామాల్లోని రైతులు తీవ్రంగా పంటలు నష్టపోయి అప్పుల పాలవుతున్న క్రషర్ యజమానులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ చోద్యం చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం రైతులు పండిస్తున్న పంటలపై ఈ కాలుష్య ప్రభావం ఉండడం వల్ల పంటలు పూర్తిగా దెబ్బతిని సరైన దిగుబడి రాక కనీసం పెట్టిన పెట్టుబడి కూడ దక్కకపోవడం వల్ల రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కసర్ల నుండి వెలవడుతున్న కాలుష్యం వల్ల పంటలు నష్టపోతున్న రైతులకు పంట నష్టపరిహారాన్ని అందించి ఆదుకోవాల్సిన స్టోన్ క్రస్సర్స్ యాజమాన్యం ఆ దిశగా పంట నష్ట పరిహారాన్ని అందించకపోవడాన్ని సిపిఎం పార్టీ నాయకులు తప్పుపడుతున్నారు. రెవెన్యూ నిబంధనలను తుంగలో తొక్కి రైతులకు నష్టం కలిగిస్తున్న స్టోన్ క్రషర్స్ యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తోందని ఆయన చెప్పారు. పెద్ద ఎత్తున రైతులు తమ పంటలను నష్టపోతున్న రెవెన్యూ అధికారులు మాత్రం ఆ రైతుల గోడును పట్టించుకోకపోవడం దారుణమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులు స్పందించి మండల వ్యాప్తంగా ఉన్న స్టోన్ క్రషర్స్ నుండి వెలువడుతున్న కాలుష్యం వల్ల పంటలు నష్టపోతున్న రైతుల వద్దకు వెళ్ళి తక్షణమే విచారణ చేపట్టాలని ఆయన రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు. పంట నష్టపోతున్న అన్నదాతలకు క్రషర్స్ యాజమాన్యాల నుండి పంట నష్టపరిహారం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో ప్రతి సంవత్సరం ఈ కాలుష్యం కోరల్లో చిక్కుకొని పంటలు నష్టపోతున్న రైతుల పట్ల రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యాన్ని ఎండగడతామన్నారు. రైతులకు న్యాయం జరగని పట్నంలో ఆయా గ్రామాల్లోని బాధిత రైతులను ఐక్యం చేసి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యాలయం వద్ద వివిధ దశల్లో ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని అవసరమైతే రైతులతో కలసి రెవెన్యూ కార్యాలయాన్ని ముట్టడించేందుకు వెనకాడమని ఆయన తెలిపారు.

బసివిని స్త్రీల సమస్యలపై గ్రీవెన్స్

గుమ్మఘట్ట జనవరి 29 ప్రభాతవార్త

ఎంపిడిఓ జయరాములు

బసవిని స్త్రీల సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించి తక్షణ పరిష్కారం కొరకు ప్రత్యేక కార్యక్రమాన్ని నేడు 10 గంటలకు కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని మండలంలోని ఉన్నటువంటి బసివిని స్త్రీల సమస్యలు ఫిర్యాదులతో కళ్యాణదుర్గంలో రెవిన్యూ డివిజనల్ కార్యాలయం నందు ఫిర్యాదు చేసి తక్షణ పరిష్కారం పొందాలని ఎంపీడీవో జయ రాములు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారురేపు సర్వసభ్య సమావేశంమండలంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం 31 జనవరి తేదీన నిర్వహించబడునని ఎంపీడీవో వి జయ రాములు పేర్కొన్నారు సర్వసభ్య సమావేశానికి ప్రజా ప్రతినిధులు మండలంలో ఉన్నటువంటి ఆయా శాఖ అధికారులు తప్పకుండా పాల్గొనాలని తెలిపారు.

యార్డ్ లో ప్రారంభమైన చింతపండు క్రయ విక్రయాలు

హిందూపురం జనవరి 29 ప్రభాతవార్త

ప్రారంభించిన చైర్మన్ అశ్వర్థ రెడ్డి

ఆంధ్రప్రదేశ్ లోనే చింతపండు మార్కెట్ అతి పెద్దదిగా పేరొందిన హిందూపురం వ్యవసాయం మార్కెట్ యార్డులో లావాదేవీలు ఈ ఏడాదికి సంబంధించి గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం ట్రేడర్స్ సహకారంతో రైతులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అన్నదానం కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డిఇ రమేష్ కుమార్, టిడిపి పట్టణ అధ్యక్షులు వెంకటేష్ తదితరులు హాజరయ్యారు. కార్యక్రమంలో యార్డ్ కార్యదర్శి నరసింహమూర్తి, సూపర్వైజర్లు కేదార్నాథ్, ఫణి గోపాల్, ఉమేష్, మండి మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీకాంత్ మొదలగు వారు పాల్గొన్నారు.

రైతులకు అన్నదానం చేస్తున్న దృశ్యం

గాంధీజీ అడుగుజాడల్లో.. రఘువీర సందేశ యాత్రకు తలారి రంగయ్య వెన్నుదన్ను!

కళ్యాణదుర్గం, జనవరి 29 ప్రభాతవార్త

గాంధీజీ సందేశ యాత్రలో పాల్గొన్న తలారి రంగయ్య

దేశ విలువల పరిరక్షణ కోసం, మహాత్మా గాంధీజీ ఆశయాల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సీడబ్ల్యూసీ సభ్యులు డాక్టర్ నీలకంఠాపురం రఘువీరా రెడ్డి చేపట్టిన గాంధీజీ సందేశ యాత్రకు రాజకీయాలకు అతీతంగా మద్దతు లభిస్తోంది. గురువారం రెండో రోజుకు చేరుకున్న ఈ యాత్రకు కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య తన పూర్తి సంఘీభావాన్ని ప్రకటించారు. అహింసాతత్వమే దేశానికి రక్ష: తలారి రంగయ్యపాదయాత్రలో స్వయంగా పాల్గొన్న డాక్టర్ తలారి రంగయ్య, రఘువీరా రెడ్డితో కలిసి అడుగులు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. దేశానికి గాంధీజీయే ప్రాణం: భారతదేశ అస్తిత్వాన్ని, మహాత్మా గాంధీజీని వేరు చేసి చూడలేమని ఆయన కొనియాడారు. అహింసా మార్గంలో స్వాతంత్ర్యాన్ని సిద్ధించి, జాతిపితగా నిలిచిన గాంధీజీ గౌరవాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. పేరు మార్పుపై అభ్యంతరం: గ్రామీణ పేదల పాలిట కల్పవృక్షం లాంటి ఉపాధి హామీ పథకం నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించడం లేదా మార్చడం అత్యంత అభ్యంతరకరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది దేశ చరిత్రను, గాంధీజీ మహోన్నత వ్యక్తిత్వాన్ని అవమానించడమేనని పేర్కొన్నారు. గాంధీజీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న ఈ యాత్రలో వివిధ మండలాల వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ జిల్లా డాక్టర్ల విభాగం అధ్యక్షుడు డాక్టర్ బొమ్మయ్య, శెట్టూరు మండల కన్వీనర్ ఎమ్మెస్ రాయుడు, కంబదూరు మండల ప్రధాన కార్యదర్శి మల్లూరు వెంకటేశులు, అల్లాపురం వన్నూర్ రెడ్డి, పాలాక్షి మరియు వివిధ మండలాల నుంచి తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు రఘువీరా రెడ్డికి సంఘీభావం తెలుపుతూ యాత్రను విజయవంతం చేశారు.

ఘనంగా జకనీమాత జాతర ఉత్సవాలు

గుత్తి, జనవరి 29 ప్రభాతవార్త

మహిళలు కలశాలతో ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణం లోని అరే కటికల ఆరాధ్య దైవం సునామ జకనీ మాత, మల్కుమా జకనీమాత ఆలయ జాతర ఉత్సవం, 23వ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు గావించారు. తదుపరి మహామంగళహారతి నిర్వహించారు. కన్యకలు, ముత్తైదువులు వందలాదిమంది పూర్ణ కలశాలతో ప్రదర్శన గావించారు. పట్టణంలోని శ్రీషిరిడిసాయిబాబా దేవస్థానం నుండి గుత్తి ఆర్ఎస్లో ఉన్న దేవస్థానం వరకు దాదాపు మూడు కిలోమీటర్ల మేర ప్రదర్శన కొనసాగింది. అరే కటికలకు దేశవ్యాప్తంగా ఒకే ఒక ఆలయం స్థానికంగా ఉండడంతో వేలాదిమంది భక్తులు ఉత్సవాలకు హాజరయ్యారు. తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర కర్ణాటక తదితర ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ఆకర్షణీయంగా అలంకరించారు. రాత్రి చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సురేష్రావు, ఆలయ కమిటీ అధ్యక్షులు లక్ష్మణరావు, కార్యనిర్వాహక అధ్యక్షులు సాయినాథ్, మహిళా విభాగం అధ్యక్షురాలు సరస్వతీబాయి, ప్రధాన కార్యదర్శి రామచందర్, కోశాధికారి సుధాకర్రావు, ఉపాధ్యక్షులు బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనం బోల్తా

-వీడియోగ్రాఫర్ మృతి - ఫోటోగ్రాఫర్కు తీవ్రగాయాలు

లేపాక్షి, జనవరి 29 ప్రభాతవార్త

ప్రమాదంలో మృతి చెందిన షమీ

షమీ (ఫైల్ఫోటో)

లేపాక్షి మండల పరిధిలోని చోళసముద్రం గ్రామంలోని జాతీయ రహదారిపై గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో వీడియోగ్రాఫర్ షమీ (44) మృతి చెందగా ఫోటోగ్రాఫర్ గిరి తీవ్రగాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బాగేపల్లిలో ప్రోగ్రాం ముగించుకొని ద్విచక్రవాహనంపై తిరిగి హిందూపురం వైపు వస్తున్నారు. చోళసముద్రం సమీపంలోకి రాగానే ట్యాంకర్ను తప్పించబోయి ద్విచక్రవాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో షమీ తలకు బలమైన గాయాలు కావడంతో అతను మృతి చెందాడు. తీవ్రగాయాలకు గురైన ఫోటోగ్రాఫర్ గిరిని చికిత్స నిమిత్తం హైవే ఆంబులెన్స్ వాహనంలో హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం గిరిని మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించినట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చట్టాలు, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సిఐ, ఎస్ఐ

లేపాక్షి, జనవరి 29 ప్రభాతవార్త

మండల పరిధిలోని చోళసముద్రం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు సైబర్నేరాలు, ఫోక్సో చట్టం, బాల్యవివాహాల నివారణచట్టంపై హిందూపురం రూరల్ సిఐజనార్దన్, ఎస్ఐ నరేంద్రలు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉంటేనే ఆత్మరక్షణతో పాటు సామాజిక నేరాలను అరికట్టవచ్చన్నారు. ఆపద సమయంలో డయల్ 100, 112, మహిళా హెల్ప్లైన్ 181, చైల్డ్ హెల్ప్లైన్ 1098, సైబర్ క్రైమ్ ఫిర్యాదుల కోసం 1930 నెంబర్లను సంప్రదించాలని సూచించారు. సురక్షితయాప్లు, "శక్తియాప్" ప్రాధాన్యతను వివరిస్తూ, ప్రతి విద్యార్థిని మొబైల్లో భద్రత కోసం ఈ యాప్ను కలిగి ఉండాలని తెలిపారు. సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు, మంచి స్పర్శ - చెడు స్పర్శ వంటి అంశాలపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

18 సంవత్సరాల వయసు నిండనివారు వాహనాలు నడపరాదు

- అవగాహన కార్యక్రమంలో యుపీఎస్ ఎస్ఐ పి.జనార్ధననాయుడు
- ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో ఆటో డ్రైవర్లకు కంటి పరీక్షలు

ఉరవకొండ, జనవరి 29 ప్రభాతవార్త

ఆటో డ్రైవర్లకు కంటి పరీక్షలు చేయిస్తున్న దృశ్యం

విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

18 సంవత్సరాల వయసు నిండని మైనర్లు వాహనాలు నడపడం చట్టరిత్యా నేరమని యుపీఎస్ ఎస్ఐ పి.జనార్ధననాయుడు స్పష్టం చేశారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా గురువారం ఆయన పట్టణం లోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ పి.జనార్ధన నాయుడు మాట్లాడుతూ ద్విచక్రవాహన చోదకులు హెల్మెట్ లేకుండా, నాలుగు చక్రాల వాహన చోదకులు సీటు బెల్టు పెట్టుకోకుండా వాహనాలు నడపడం ప్రమాదకమన్నారు. మద్యం సేవించి, మోబైల్ ఫోన్లలో మాట్లాడుతూ వాహనాలు నడిపితే ఏకాగ్రత కోల్పోయి ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోవడమో లేక అంగవైకల్యం పొందడమో జరుగుతుందన్నారు. రోడ్డు నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్య స్థానాలకు చేరాలని సూచించారు. అంతకు ముందు ఉదయం ఆటో డ్రైవర్లకు స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో కంటి పరీక్షలు చేయించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ఎన్.వి.ఎస్.చౌదరి, కంటి వైద్యులు డాక్టర్ రాజేష్నాయక్, ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఛత్రపతి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

హిందూపురం జనవరి 29 ప్రభాతవార్త

హాజరైన మున్సిపల్ చైర్మన్ తదితరులు



భూమి పూజలో నిర్వాహకులు

భారతదేశంపై దండెత్తి వచ్చిన ముష్కరుల గుండెలను చీల్చి చెండాడిన హిందూ ధర్మ ఉద్ధారకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటుకు హిందూ పురంలో భూమి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. గురువారం పెనుకొండ ప్రధాని రహదారిలో సదాశివనగర్ క్రాస్వద్ద నిర్వాహకులు కేపీ చలపతి, ప్రాణేష్, ప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, టిడిపి సీనియర్ నాయకులు మంగేష్, బిజెపి సీనియర్ నేత రమేష్ రెడ్డి, సూగూరు దేవాలయం పాలకమండలి చైర్మన్ వైసీ చంద్రశేఖర్, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు హిందూ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. శివాజీ చిత్రపటం ఎదుట హోమాలను చలపతి దంపతులు నిర్వహించారు. ఈ నెల 12న శివాజీ జన్మదినం సందర్భంగా విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ప్రతి ఒక్క హిందూ బంధువులు ఈ కార్యక్రమానికి సహకరించి తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.

ప్రజాదర్బార్ కార్యక్రమంకు ఏర్పాట్లు

కనేకల్లు జనవరి 29 ప్రభాతవార్త

ప్రజా దర్బార్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న పోలీసులు

నేడు నిర్వహించే ప్రజాదర్బార్ కార్యక్రమంలో భాగంగా రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎంపీడీవో ఆఫీస్ నందు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొంటున్నారు, ఈ కార్యక్రమంలో ప్రజలసమస్యలను అర్జీల రూపంలో స్వీకరించేందుకు తగిన ఏర్పాట్లను అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ఏర్పాట్లను తాసిల్దార్ బ్రహ్మయ్య ఎస్ఐ నాగ మధు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీవో విజయసింహారెడ్డి,ఎస్ఐ నాగమధు, కణేకల్ మండల కన్వీనర్ వన్నారెడ్డి, కలేకుర్తి సుదర్శన్ వెంకటేష్ చౌదరి ఇతరులు పాల్గొన్నారు.

ఈవీఎంల .. గోదాము వద్ద పటిష్టమైన నిఘా ఉంచండి..!

శ్రీ సత్య సాయి జిల్లా ,కలెక్టర్ శ్యాం ప్రసాద్

రాజకీయ ప్రతినిధులతో ఈవీఎంల గోదామును పరిశీలిస్తున్న కలెక్టర్

ధర్మవరం రూరల్ జనవరి 29 ప్రభాతవార్త

ధర్మవరం మార్కెట్ యార్డులో భద్రపరిచిన ఈవీఎంల గోదామును గురువారం శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గడచిన సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను భద్రపరిచిన గోదాముల వద్ద గట్టి నిఘా ఉంచాలన్నారు. అలాగే కట్టు దిట్టమైన భద్రత వలయంలో నిరం

అంగరంగ వైభవంగా భీష్మ ఏకాదశి..!

అనంతపురము, జనవరి 29 ప్రభాతవార్త బ్యూరో

భీష్మ ఏకాదశి సందర్భంగా ఈరోజు బెస్త సేవా సంఘం, అనంతపురం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో, గంగపుత్ర కమ్యూనిటీ హాల్,ఆదర్శనగర్ అనంత పురం నగరంలో బెస్తలందరూ అంగరంగ వైభవంగా వేడుకలు జరుపుకు న్నారు. మొదట భీష్ముని చిత్రపటానికి పూలమాల అలంకరణ చేసి, పూజ నిర్వహించి, హారతి, తీర్థప్రసాదాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు కేవీ రమణ మాట్లాడుతూ.. చరిత్రలో భీష్మ ఏకాదశికి ఎంతో ప్రాచుర్యం ఉన్నదని, ధర్మ పరిరక్షణ కోసం భీష్మ పితా మహుడు ఆజన్మాంతం బ్రహ్మచారిగా ఉండిపోవడంతో పాటు, ధర్మాన్ని గెలిపించడం కోసం, తన చేతిలో ఆయుధం ఉన్నంతసేపు హరిహర బ్రహ్మ దులు కూడా జయించలేరని తెలిసి, తన మరణ రహస్యాన్ని పాండ ్వులకు చెప్పిన త్యాగశీలి అని, గంగపుత్రుడైన భీష్ముడు మహాభార తానికి మూలపు రుషుడని, భారతదేశంలో ఇంత ప్రాముఖ్యత కలిగి, ఆదర్శ వంతమైన, ధర్మ పరిరక్షణ కోసం పాటుపడిన భీష్ముని, ప్రతి ఏటా మాగ శుద్ధ ఏకాదశి, సూ ర్యుడు ఉత్తరాయణ ప్రయాణం ప్రారంభ రోజును స్మరిం చుకోవడం కోసం, భీష్మ ఏకాదశిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కేవీ రమణ, వర్కింగ్ ప్రెసిడెంట్ హరినా థ్, ట్రెజరర్ నాగేంద్ర, ఉపాధ్యక్షులు గంగప్ప, గౌరవ అధ్యక్షులు చంద్రబాబు, కే.శ్రీనివాసులు, బి.శ్రీనివాసులు, లక్ష్మినారాయణ, ప్రసాద్, మల్లేశ్వరి, పాప న్న, సురేష్, మల్లికార్జున, శ్రీధర్, గోవిందరాజులు, చలపతి, తదితర బెస్త సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విజయనగరం శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో జరిగిన తి। టెక్నాలజీ డిబేట్ కార్యక్రమంలో ప్రొఫెసర్ జోస్.

బళ్లారి

జనవరి 29 ప్రభాతవార్త:

మాట్లాడుతున్న ప్రొఫెసర్ రాబర్ట్ జోస్.

నేటి సాంకేతిక యుగంలో, వ్యక్తిగత సమాచారాన్ని రక్షించుకో వడం ఒక పెద్ద సవాలుగా మారి ందని విజయనగరం శ్రీ కృష్ణదే వరాయ విశ్వవిద్యాల యంలోని ఆంగ్ల అధ్యయన విభాగాధిపతి ప్రొఫెసర్ రాబర్ట్ జోస్ అన్నారు. గురువారం విశ్వవిద్యాలయంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆడిటోరియంలో విశ్వవిద్యాలయం యొక్క అంతర్గత ఫిర్యాదుల కమిటీ (ఐసిసి) నిర్వహించిన చర్చా కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఆయన మాట్లాడారు. తి। టెక్నాలజీ కారణంగా మానవత్వం అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన పరిస్థితిని ఎదుర్కొంది. నేడు, లింగ సమానత్వం కారణంగా మహిళలు అనేక రంగాలలో తమను తాము ప్రత్యేకతను చాటుకున్నారు. ప్రస్తుతం పురుష విప్లవం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. దేశంలో మహిళా చట్టాలు బలంగా ఉన్నాయని, సమాజంలో మహిళల పట్ల గౌరవ దృక్పథాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని కెమిస్ట్రీ విభాగం ప్రొఫెసర్ ప్రొఫెసర్ అరుణ్ కుమార్ లగశెట్టి అన్నారు. కార్యక్రమం సమన్వయకర్త మరియు ఐసిసి డైరెక్టర్ ప్రొఫెసర్ గౌరీ మాణిక్ మానస పరిచయ ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమంలో, ఖిసర్వీస్ స్టేషన్‌లో శివీళీబీ చట్టాన్ని అమలు చేయడంలో మరియు బలోపేతం చేయడంలో సైబర్ భద్రతా వ్యవస్థలు ప్రభావవంతంగా ఉన్నాయా?ఖి అనే అంశంపై విద్యార్థులచే చర్చ జరిగింది. లైంగిక వేధింపుల నివారణపై ప్రొఫెసర్ మేధావిని కత్తి ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తిగా భౌతిక శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ ఉదయకుమార్ ఖడ్కే వేదికపై ఉన్నారు. డీన్‌లు, విశ్వవిద్యాల యంలోని వివిధ సంస్థల అధిపతులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది మరియు పరిశోధన విద్యార్థులు హాజరయ్యారు.

వీగిళీ వ్యవస్థ రుణ మళ్లింపుకు అనుమతించాలి: శాంతకుమార్

బళ్లారి జనవరి 29 ప్రభాతవార్త:

నిరసన తెలుపుతున్న దృశ్యం.

జాతీయ బ్యాంకులు వీగిళీ వ్యవస్థ ద్వారా రైతులకు కొత్త రుణాలను పంపిణీ చేస్తున్నాయని, కానీ కర్ణాటక గ్రామీణ బ్యాంకు శాఖలు వీగిళీ వ్యవస్థ ద్వారా రుణాలు తిరిగి చెల్లించడానికి మీనా మీసాను లేవనెత్తుతూ రైతులను వేధిస్తున్నాయని ఆరోపిస్తూ, రాష్ట్ర రైతు సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కురుబ శాంతకుమార్ నాయకత్వంలో అనేక జిల్లాల రైతులు బళ్లారిలోని కేంద్ర కార్యాలయం వద్ద నిరసన తెలిపారు.ఈ సందర్భంగా, నిరసనకారుల వద్దకు వచ్చిన జనరల్ మేనేజర్ సత్య ప్రసాద్, హాలులో కార్యకర్తలతో సమావేశం నిర్వహించి ఈ విషయంపై చర్చించారు. ఈ సందర్భంగా, నిరసనకారుల వద్దకు వచ్చిన జనరల్ మేనేజర్ సత్య ప్రసాద్, హాలులో కార్యకర్తలతో సమావేశం నిర్వహించి, ఈ విషయం పై చర్చించారు. ఈ సంవత్సరం, మా గ్రామీణ బ్యాంకులోని 61,000 మంది రైతుల రుణాలను వీగిళీ ద్వారా తిరిగి చెల్లించాము. ఇప్పుడు, వీగిళీ ద్వారా రుణాలు తిరిగి చెల్లించే రైతులకు అసలు మొత్తంపై కూడా తగ్గింపు ఇవ్వబడుతుంది. కొత్త రుణాలతో తిరిగి చెల్లించే మొత్తం కంటే వ్యవసాయ రుణాలను తిరిగి చెల్లించే రైతులకు ఇరవై ఐదు శాతం ఎక్కువ రుణాలు పంపిణీ చేయబడతాయి. ఈ విషయంలో, రుణాల కోసం డబ్బును జమ చేయవద్దని వెంటనే సూచనలు ఇవ్వబడతాయి. రికవరీ కోసం హామీదారుల ద్వారా వారిని వేధిస్తున్నారని మరియు కోర్టులో కేసు వేయవద్దని వారు చెబుతున్నారు. అలాంటి రైతులకు సంతకాలు ఇవ్వబడతాయి మరియు రుణాలు పునరుద్ధరించబడతాయి. రుణం ఇవ్వకుండా పాత ట్రాక్టర్ తీసుకొని సంతకం తీసుకున్నందుకు బ్యాంకుపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. బళ్లారికి వచ్చిన రైతులు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే, నెలలోపు వారి సమస్యలను పరిష్కరిస్తారు. అటువంటి సమస్యలపై చర్చించడానికి వచ్చే నెల 15 తర్వాత మైసూర్‌లో మండల స్థాయి సమావేశం నిర్వహించ బడుతుందని, సమస్యలను విని అక్కడికక్కడే వాటిని పరిష్కరించడానికి రైతులను ఆహ్వానిస్తామని వారు చెప్పారు. నేటి ఉద్యమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అత్తల్లి దేవరాజ్, రాష్ట్ర మహిళా సమన్వయకర్త జీవి లక్ష్మీదేవి కమలమ్మ పాల్గొన్నారు. బరన్‌పూర్ నాగరాజ్. బైరా రెడ్డి. రవిచంద్ర. పి సోమశేఖర్. నంజుండస్వామి.నాగేష్ కుమార్. మాదేవప్ప. వందలాది మంది రైతులు హాజరయ్యారు.

రఘు నాయకత్వంలో నిర్వహించే రాజ్యాంగ అవగాహన సదస్సుకు అనుమతి ఇవ్వరాదు : జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ విజ్ఞప్తి.

సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేష్.

బళ్లారి జనవరి 29 ప్రభాతవార్త:

భీమ్ ఆర్మీ సంస్థ నుండి బహిష్కరించబడిన భీమ్ ఆర్మీ సంస్థ ఆఫీస్ బేరర్లు రఘు.సంస్థ పేరుతో ఎటువంటి కార్యక్రమం, సమావేశం లేదా సమావేశాన్ని నిర్వహించలేరు. భీమ్ ఆర్మీ సంస్థ జిల్లా మరియు రాష్ట్ర యూనిట్ ఆఫీస్ బేరర్లు వారు చేపట్టే ఏ కార్యక్రమానికి సమ్మతి కలిగి ఉండరు. భీమ్ ఆర్మీ సంస్థ జిల్లా అధ్యక్షుడు కె. వెంకటేష్ రేపు నగరంలోని బేస్ ఆఫీస్ సమీపంలోని కెఇబి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి రాజ్యాంగ అవగాహన సదస్సుకు ఇచ్చిన అనుమతిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఈరోజు నగరంలోని పత్రికా భవన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి భీమ్ ఆర్మీ పేరుతో నిర్వహించే ఈ కార్యక్రమానికి సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు మరియు జిల్లా అధ్యక్షుడి నుండి ఎటువంటి అనుమతి లేదా సంప్రదింపులు తీసుకోలేదని అన్నారు. కార్యక్రమ నిర్వాహకులు సంస్థ పేరును మరియు ఆఫీస్ బేరర్ల పేర్లను దుర్వినియోగం చేస్తున్నారని, ఈ పరిణామం రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లోని భీమ్ ఆర్మీ ఆఫీస్ బేరర్లు మరియు కార్యకర్తలలో తీవ్ర అసంతృప్తికి కారణమైంది. ఈ కార్యక్రమానికి అనుమతి ఇస్తే ఘర్షణలు జరిగే అవకాశం ఉందని, దీనివల్ల ప్రజా, శాంతి భద్రతల ఉల్లంఘన జరిగే అవకాశం ఉందని వారు జిల్లా పోలీసు శాఖకు ఫిర్యాదు చేశారు. ఈ సదస్సు నిర్వహణకు పోలీసులు, ఇతర శాఖల అధికారులు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఇవ్వకూడదని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సమావేశంలో రాఘవేంద్ర, ఇమ్రాన్, మల్లికార్జున, న్యాయవాదులు కె. ప్రకాష్, కిషోర్, ప్రవీణ్ కుమార్, కలందర్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయికి వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ సైకిల్ యాత్ర ప్రారంభం

- సైకిల్ యాత్ర ప్రారంభించిన ప్రముఖ డాక్టర్ విశ్వనాథ్ రెడ్డి

అనంతపురం న్యూటౌన్, జనవరి 29 ప్రభాతవార్త

సైకిల్ యాత్రను ప్రారంభిస్తున్న దృశ్యం

అనంతపురం జిల్లాలో గంజాయిని నివారించాలనే ఉద్దేశంతో జిల్లా వ్యాప్తం గా భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ, భారత ప్రజాతంత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక టవర్ క్లాక్ సెంటర్ వద్ద సైకిల్ యాత్ర ప్రారం బించారు. ఈ సైకిల్ యాత్రను ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ విశ్వనాథ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ విశ్వనాథ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్, జిల్లా అధ్యక్షులు తరిమెల గిరి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా యువతను విద్యార్థుల జీవితాలను నాశనం చేయడానికి గంజాయి మహమ్మారిని అమ్ముతూ గంజాయి ముఠా ప్రయ త్నిస్తున్నద న్నారు. అనంతపురం నగరంలో ప్రముఖ కళాశాలలు, పాఠశాలల్లో విద్యారు లే లక్ష్యంగా చాక్లెట్ల రూపంలోనూ సిగరెట్ల రూపం లోనూ ఫెవికాల్ రూపం లోనూ గంజాయిని అమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యాత్రలో భాగంగా మొదటి రోజు అనంతపురం నగరంలో మొదలై నగరంలో ఉన్నటు వంటి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సదస్సు నిర్వహిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వంశీ, ఓం నాథ్, నాగ ్భూషణ్, సాయి, నరసింహ, నిఖిల్, భాస్కర్, తరుణ్, అరవింద్, జయ కృష్ణ, కుళ్లాయప్ప, గణేష్,ప్రవీణ్ కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

శుక్లపక్ష ఏకాదశి రోజున జరుపుకునే అత్యంత పవిత్రమైన పండుగ భీష్మ ఏకాదశి

- గోవిందనామ స్మరణల మధ్య స్వాముల వారి ప్రాకారోత్సం

పామిడి, జనవరి 29 ప్రభాతార్త

ప్రత్యేక అలంకరణలో శ్రీదేవి భూదేవి సహిత లక్ష్మీనారాయణస్వామి

శ్రీదేవి భూదేవి సహిత లక్ష్మీనారాయణస్వామి ఉత్సవ విగ్రహాల ఆలయ ప్రాకారోత్సం.

మాఘమాసంలో శుక్లపక్ష ఏకాదశి రోజున జరుపుకునే అత్యంత పవిత్ర మైన పండుగ భీష్మ ఏకాదశి అని శ్రీ అనంత గజ గరుడ లక్ష్మీనారాయ ణస్వా మి దేవాలయ అర్చకులు విశ్వనాథశర్మ పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీ అనంత గజ గరుడ లక్ష్మీనారాయణస్వామి దేవాలయం నందు గురువారం విష్ణుస హస్రనామ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని భీష్మ ఏకాదశిని ఘనంగా నిర్వహించారు. వేకువజామున శ్రీదేవి భూదేవి లక్ష్మీనారాయణ స్వా మిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేక అర్చనలు పూజలు చేపట్టారు. భక్తులు విష్ణుసహస్రనామ పారాయణం పఠించారు. గోవింద నామ స్మరణల మధ్య శ్రీదేవి భూదేవి లక్ష్మీనారాయణస్వామి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఆలయ ప్రాకారోత్సవం చేసిన అనంతరం మహామంగళహారతి గావించి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

పెద్దఎత్తున దేవాలయానికి చేరుకున్న భక్తులు ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న శ్రీదేవి భూదేవి సహిత లక్ష్మీనారా యణ స్వామిని దర్శించుకుని పూజలు చేపడుతూ స్వాముల వారి కృపకు పాత్రుల య్యారు. కురుక్షుత్ర యుద్ధం తరువాత అంపశయ్యపై ఉన్నటువంటి భీష్ముడు ధర్మరాజుకు విష్ణుసహస్రనామ స్తోత్రాన్ని బోధించిన రోజుగా ప్రసిద్ధి గాంచిం దని ఈరోజు విష్ణు పూజ ఉపవాసం విష్ణు సహస్ర నామ పారాయణం చేయటం ద్వార మోక్షం కలుగు తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. విష్ణు సహస్ర ్నామ పారాయణం శ్రీ మహావిష్ణువు యొక్క వేయి నామాలను వర్ణిస్తుందని నిత్యం పారాణం చేయటం వల్ల మానశిక ప్రశాంతత సకల సంపదలు గ్రహ దోష నివారణ కలుగుందని శాస్త్రాలు సూచిస్తున్నాయన్నారు.

కొండమీద రాయుని పూజలో డి.ఎల్.పి.ఓ

బుక్కరాయసముద్రం జనవరి 29 ప్రభాతవార్త

శ్రీ కొండమీదరాయస్వామిని దర్శించుకున్న డిఎల్‌పిఓ విజయ్‌కుమార్

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో దేవరకొండ పై వెలసిన శ్రీ కొండమీదరాయుని బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం డిఎల్‌పిఓ విజయ్ కుమార్ వారి కుటుంబ సభ్యులు శ్రీ కొండమీద వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకొన్నారు. ఆలయ అర్చకులు చాగంటి సురేష్ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు.అనంతరం వారిని శాలవా,పూల మాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు సర్పంచు పార్వ తి, గ్రామ కార్యదర్శి టి, పెద్దశ్రీనివాసులు,పంచాయితీ సిబ్బంది యర్రకొం డప్ప,సుధాఖర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వెంకటరమణాచార్య ఛారిటబుల్ ట్రస్ట్ ఆధరవర్యంలో నేడు ప్రత్యేక పూజలు

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని కెకె అగ్రహారం పంచాయితీ పరిదిలోని సంజీవపురం గ్రామ సమీపంలో వెలసిన పరమ సంస్థనం పరమపిత శ్రీ వెంకటరమణా చార్య గురువు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 14వ ఆరాధన మహోత్స వములు పురస్కరించుకొని జనవరి 23 నుండి పూజలు నిర్వహించడం జరుగుతుంది .నేడు ఉదయం పరమ బ్రహ్మ విశ్వయోగ పంచ పుష్పయోగ పూజ్యస్యం లో భాగంగా 109 మంది దంపతులకు 109 కలశములతో కలశపూజలు నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ సభ్యులు అశోక్‌మార్ ఒక ప్రకటనలో తెలిపారు.

డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేనిదే యాంటీబయాటిక్ ఔషదం అమ్మరాదు

ఔషద నియంత్రణ డ్రగ్ ఇన్స్పెక్టర్ కేశవరెడ్డి

బుక్కరాయసముద్రం జనవరి 29 ప్రభాతవార్త

మందులషాపును తనిఖీ చేస్తున్న డి.ఐ కేశవరెడ్డి

డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేనిదే యాంటీబయాటిక్ మందులు (ఔషదం) అమ్మ రాదని అనంతపురం ఔషద నియంత్రణ డ్రగ్ ఇన్స్పెక్టర్ (డి.ఐ) కేశవరెడి మందుల షాపు నిర్వహకులను ఆదేశించారు.గురువారం బుక్కరా యస ముద్రం మండల కేంద్రంలోని మందులషాపులను ఆకస్మిఖ తనిచేశా రు. ఈ సందర్భంగా బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని వెంకటేశ్వర మెడికల్ షాపు,ఆర్.కె ఫామ్‌సీ,బండి పిఎన్ పాలిక్ క్లీనిక్,రుషికేవశ తదితర మందుషా ఫులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా పలు రికార్డులను పరిశీలించి మందులషాపుల నిర్వహకులకు పలు సూచనలు సలహా ఇస్తూ రాష్ట్ర ఔషద నియంత్రణలో భాగంగా యాంటీబటిక్ వినియో గం,కొనుగోలు, అమ్మకాలపై ఈ తనిఖీలు చేయడం జరిగింద న్నారు.. యాం టీబయాటిక్ అర్హత కలిగిన డాక్టర్లు రాసిన రిసె ప్షన్ పై మాత్రమే ఇవ్వాలన్నా రు.అర్హతలేని డాక్టర్లు, ఆర్ఎం పీలు రాసిన చీటీల పై యాంటీ బయాటీక్ అమ్మరాదన్నారు . చిన్న పిల్లలకు విచ్చలవి డిగా యాంటీబ యాటీక్ వాడడ ం వలన ముందు ముందు పెరెగేవ యసులో ఏ మందులు పనిచేయ కుండా పోతాయన్నారు. రోగులు అర్హత కలిగిన వైద్యుల దగ్గర మాత్రమే వైద్యం చేయించు కోవాలన్నారు.

రోడ్డు ప్రమాదలపపై ప్రతి ఒక్కరు అవగాహహన కలిగి ఉండాలి - సిఐ కౌలుట్లయ్య

శింగనమల, జనవరి 29 ప్రభాతవార్త

హెల్మెట్‌లు అందజేస్తున్న సిఐ కౌలుట్లయ్య

రోడ్డు ప్రమాదాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని శింగనమల సర్కిల్ ఇన్స్పెక్టర్ కౌలుట్లయ్య పేర్కొన్నారు. ఆయన గురువారం మండల పరిధిలోని లోలూరు క్రాస్‌లో హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత-మా బాధ్యత కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలా మేరకు శింగనమల, సర్కిల్ ఇన్స్పెక్టర్ కౌలుట్లయ్య హైదరాబాద్ ఇ ంగ్లీష్ మీడియం స్కూల్ యాజమన్యాలకు, సిబ్బందికి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ప్రతి రోజు స్కూల్‌కు వచ్చే వారు తప్ప నిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఆయన సూచించారు. రెండు చక్రాల వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాలు నడిపేవారు సీటు బెల్టు ధరించాలని, అధిక వేగం మానుకో వాలని, స్పీడ్ బ్రేకర్లు, మలుపులు, ప్రమాద కర ప్రాంతాలలో ప్రత్యేక జాగ్ర త్తలు పాటించాలని అవగా హన కల్పించారు. మన ప్రాణాలు మన చేతు ల్లో ఉన్నాయని, మనం సురక్షితంగాఉంటేనే మన కుటుంబం సంతోష ంగా ఉం టుందని సిఐ కౌలుట్లయ్య సందేశం ఇచ్చారు. రోడ్డు ప్రమాదాల వల్ల ఎన్నో కుటుంబాలు నష్ట పోతు న్నా యని ఆయన ఆవే దన వ్యక్త ం చేశారు. వీటన్నింటినీ దృ ష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరు బాధ్య తగా వాహనాలు నడపాల న్నా రు. ఈ సందేశాన్ని అందరికీ తెలి యజేయాలన్న ఉద్దేశ్యంతో హైద రాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం ఇలాంటి మంచి కార్యక్రమాలనిర్వహణకు ముం దుకు రావడం హర్షించ దగ్గ విష యమని స్కూల్ యాజవ న్యం ప్రత్యేక చొరవతో నిర్వహిస్తున్న సామాజిక బాధ్యతను కొనియాడారు. ఈ కార్యక్ర మంలో హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ జిఎం రామసు బ్బారెడ్డి, సిఏఓ ప్రతాప్‌రెడ్డి, ఏజిఎం శంకర్‌నారా యణ, ప్రిన్సిపాల్ ఉమా, పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

బుల్లసముద్రం ఎస్సీ కాలనీల్లోసహపక్తి భోజనం కార్యక్రమంలో పాల్గొన్న సిడబ్ల్యుసి సభ్యుడు రఘువీరారెడ్డి

- బుల్లసముద్రం ఎస్సీ కాలనీలో సిడబ్ల్యుసి సభ్యుడు ఎన్.రఘువీరారెడ్డి సహపంక్తి భోజనం

అనంతపురం, జనవరి 29 ప్రభాతవార్త బ్యూరో

సహపంక్తి భోజననం చేస్తున్న సిడబ్ల్యుసి సభ్యుడు రఘువీరారెడ్డి

సిడబ్ల్యుసి సభ్యుడు, మాజీ మంత్రి నీలకంఠాపురం రఘువీరారెడ్డి చేపట్టిన గాంధీజీ సందేశ్ యాత్రలో భాగంగా రెండో రోజు ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. మడకశిర మండలం నీలకంఠాపురం నుంచి హిందూపురం వరకు మూడు రోజులు పాటు చేపట్టే పాద యాత్ర రెండో రోజైన గురువారం బుల్ల సముద్రంలో ప్రారంభమై పరిగి వరకు సాగింది.

ఇందులో భాగంగా బుల్లసముద్రంలో ఎస్సీ కాలనీలో నిర్వహించిన సహపక్తి భోజనం కార్యక్ర మంలో వృద్ధ ఎస్సి మహిళలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘువీరాకు మహిళలు అన్నం తినిపించగా రఘువీరారెడ్డి కూడా వృద్ధ మహి ళలకు అన్నం తినిపించడంతో వారు ఆనందానికి గురయ్యారు. జాతిపిత మహాత్మా గాంధీజీ ఫిలాసఫీని జనాలకి తీసుకెళ్ళేందుకు చేపట్టిన గాంధీజీ సందేశ్ యాత్రకు జనం నుంచి మంచి స్పందన లభిస్తోంది. ఈ కార్యక్రమం శుక్రవారం హిందూపురంలో ముగియ నుంది.

విధులు పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు - ఎస్సీ, బీసీ హాస్టల్స్ వార్డెన్లకు డీడీ హెచ్చరిక

మాట్లాడుతున్నన డిడి కుష్బు కొఠారి

అనంతపురం న్యూటౌన్, జనవరి 29 ప్రభాతవార్త

నగరంలోని బీసీ స్టడీ సర్కిల్ లో గురువారం బీసీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఖుష్బూ కోఠారి ఆధ్వర్య ంలో ఉదయం సహాయ వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు, వసతి గృహ సంక్షేమ అధికారులతో, మధ్యాహ్నం సహాయ సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, వసతి గృహ సంక్షేమ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ ఖుష్బూ కొఠారి మాట్లాడు తూ.. జిల్లాలోని ఎస్సీ,బీసీ వసతి గృహాల నిర్వహణలో పారదర్శకత, బాధ్యత మరియు సమర్థత అత్యంత కీలకమన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంక్షేమ శాఖల వసతి గృహాలలో వసతి గృహ సంక్షేమ అధికారుల పని తీరు, ఆహార నాణ్యత, పరిశుభ్రమైన తాగునీటి కల్పన వంటి అంశాలపై ఐవిఆర్ ఎస్ విధానం ద్వారా ప్రజాభిప్రా య సేకరణ జరుగుతున్నందున, అధికారులు తమ విధులను పూర్తి బాధ్యతతో, నిజాయితీతో నిబద్ధతతో నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థు ల సంక్షేమం, ఆహార నాణ్యత, హాస్టల్ నిర్వహణ, పారిశుధ్యం మరియు రికార్డు నిర్వహణ వంటి అంశాలలో ఎటువంటి నిర్లక్ష్యం చోటు చేసుకోరా దని స్పష్టం చేశారు. అలాగే ఈ అంశాలపై విద్యార్థుల తల్లిదండ్రులలో అవగాహన కల్పించవలసిన అవసరం ఉందని సూచించారు. అదేవిధంగా ప్రత్యేక యాప్ (హెచ్బిటిఎస్)లో వసతి గృహాలకు సంబం ధించిన వివరాలను తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని ఆదేశించారు. యాప్‌లో అప్లోడ్ చేయబడుతున్న ఫోటోలు, సమాచారం కృత్రిమ ఏఐ ద్వారా పరిశీలించ బడుతాయన్నారు. త్వరలో జరగనున్న పదవ తరగతి మరియు ఇంటర్మీడి యట్ పరీక్షలలో విద్యార్థులు మంచి ఉత్తీర్ణత శాతం సాధించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్లు సుభాషిని, రంగమ్మ, గంగాద్రి,మస్తాన్, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్లు రామ్మోహన్, శ్రీనివాసులు, రామునాయక్, బీసీ సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయం పర్యవేక్షకులు ఆంజనేయులు, జిల్లాలోని ఎస్సి, బీసీ హాస్టల్స్ వార్డెన్లు పాల్గొన్నారు.

రసరమ్యంగా సాగిన అష్టావధానం

అష్టావధానం నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, జనవరి 29 ప్రభాతవార్త

అష్టావధానం తెలుగు సాహిత్యంలో ఒక మకుటం లాంటిది. ఎనిమిది మంది ప్రశ్నించేవారు ఏకకాలంలో సమాధానపరుస్తూ, అత్యున్నత ఏకాగ్రత, పాండిత్యంతో సాగే సాహిత్య ఆహ్లాద మనో రంజకంగా సాగే విన్యాసం. ప్రధానంగా భారతీయ సంస్కృతి, పురాణేతిహాసాలను ప్రతిబింబించే కళా రూపం. అనంతపురంలోని శారదా నగర్‌లో శ్రీశృంగేరి శంకరమఠంలో వజ్రోత్సవ భారతి, ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని అవధాన సప్తకము నిర్వహించారు. రెండు రోజులలో భాగంగా గురువారం నాడు ఉదయం 9 గంటలకు ప్రారంభమై రాత్రి 8 గంటల వరకు నాలుగు విభాగా లుగా అవధాన కార్యక్రమాలను, యాగశాలలో హోమాలు నిర్వహించారు. యాగశాలలో గణపతి పూజ, గోపూజ, గణపతి హోమం ను నిర్వహించారు. అవధానంలో ఉదయం డాక్టర్ బలుసు అపర్ణ, రాంబట్ల పార్వతీ శ్వర శర్మ, ఎర్రం శెట్టి ఉమామహేశ్వర్, విశ్వంత్ పాల్గొన్నారు. అవగాహన కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా ఆచార్య శలాక రఘునాథ శర్మ, మహాదేవ మణి, నరాలరామిరెడ్డి పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి డాక్టర్ మాడుగుల ప్రవుల్ల రాసినటువంటి ఆకాశవాణిలో నా వాణి పుస్తక ఆవిష్కరణ చేశారు. అవగాహన కార్యక్రమానికి శలాక రఘునాథ ఆధ్వర్యంలో అవదాన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అవధాని ఆశువుగా పద్యాలు పూరి చందం, సమస్యా పూరణం, వర్ణన, నిషిద్ధాక్షరి వంటి వివిధ అంశాలను ఒకే సమయంలో ప్రదర్శిస్

04ATP29_04ATP29.qxd 29-01-2026 PM 11:03 Page 1

ఇకనుండి రైతులకు నాణ్యమైన నిరంతర విద్యుత్

పల్లెపల్లి రైతులతో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం జనవరి 29 ప్రభాతవార్త

అంతరాలు, అవాంతరాలు లేని నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తామని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. రాయదుర్గం రూరల్ పరిధి లోని పల్లేపల్లి విద్యుత్ సబ్ స్టేషన్లో గురువారం 5 మెగావాట్ల సామర్థం కలిగిన అదనపు ట్రాన్స్ఫార్మర్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అదనపు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుతో రాబోయే మూ డేళ్ల వరకు ఈ ప్రాంతంలో అవసరమైన అదనపు విద్యుత్తు సర్వీసులు ఇచ్చుకోవడానికి అవకాశం ఏర్పడిందన్నారు. పల్లెపల్లి, మల్లాపురం ఫీడర్లను వేరు చేసినందున వ్యవసాయానికి, ఇంటికి ఎటువంటి ఇబ్బంది లేకుండా 3 ఫేజ్ విద్యుత్తు సరఫరా అవుతుందన్నారు. ముఖ్యంగా వ్యవసాయానికి ఉదయం పూట కరెంటు ఉండడంవల్ల రాత్రి వేళల్లో రైతులు ఇబ్బందులు పడాల్సిన అవసరం ఉండదన్నారు. ఆగిపోయిన సుమారు రూ.60కోట్ల విలు వైన ఆర్డిఎస్ఎస్ పనులను పునః ప్రారంభించీ 40శాతం పూర్తి చేసామ న్నారు. అదనపు ట్రాన్స్ఫార్మర్ల కోసం అసెంబ్లీలో ప్రస్తావించడంతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యుత్ శాఖ మంత్రి రవికుమా ర్, విద్యుత్ శాఖ ఉన్నతా ధికారులను పలుమార్లు కలిసి వినతులు అందజేయ డం జరిగిందన్నారు. తన అభ్యర్థన మేరకు గత ఏడాది రాయ దుర్గం నియోజకవర్గానికి రెగ్యు లర్గా ఇచ్చే వాటితోపాటు 550 అదనపు ట్రాన్స్ఫా ర్మర్లు మంజూరు చేశానన్నారు. దాంతో డిసెంబర్ వరకు దరఖాస్తు

నూతన ట్రాన్స్ఫార్మర్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

చేసిన వారందరికీ వ్యవసాయ విద్యు త్ సర్వీసులు ఇచ్చామ న్నారు. తాజాగా మరికొందరు రైతులు దరఖాస్తుచేసి వ్యవసాయ సర్వీ సుల కోసం విన్నవిస్తున్నా రని, ప్రాధాన్యత క్రమంలో ఇప్పించే ప్రయత్నం చేస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో మం డల కన్వీనర్ కురుబ హను మంతు, సదాశివ ,జనసేన మంజునాథ గౌడ్, పాటిల్ అజయ్,మల్లెషప్ప , రాజశేఖర్ రెడ్డి, వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ పనులు వేగవంతం చేయాలి

అహుడా చైర్మన్ టిసి వరుణ్, వైస్ చైర్మన్ సి.విష్ణుచరణ్‌లు

అనంతపురం, జనవరి 29 ప్రభాతవార్త

అనంతపురము,హిందూపురము అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అహుడా) పరిధిలో ఎల్ఆర్ఎస్ లను నిర్దేశిత సమయం పెట్టుకుని వేగవంతం చేయాలని అహుడ చైర్మన్ టి. సి. వరుణ్, ఇంఛార్జి జిల్లా కలెక్టర్, వైస్ చైర్మన్ సి.విష్ణు చరణ్ లు పేర్కొన్నారు. నగరంలోని అహుడ కార్యాలయంలో గురువారం అహుడ సెక్రటరీ జి.రామకృష్ణారెడ్డి సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంఛార్జి జిల్లా కలెక్టర్, వైస్ చైర్మన్ మాట్లాడుతూ అనధికార లేఅవుట్లు, ప్లాట్ల నియంత్రణ పథకం (ఎల్ఆర్ఎస్2020) కింద అనధికార లేఅవుట్లు, ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకొనుటకు అవకాశం కల్పించామని, ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలన్నారు. బిల్డింగ్ పినరైజేషన్ స్కీం ప్రక్రియను మొదలు పెట్టాలన్నారు. అర్బన్ లో ఏర్పాటు చేస్తున్న పింక్ టాయ్ లెట్స్ ను, స్విమ్మింగ్ పూల్ ని త్వరలో ప్రారంభించాలన్నారు. ఎంఐజి లేఅవుట్లలో పెండింగ్ పేమెంట్ లను వసూలు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గుండం కోనేరు టెండర్లను మళ్లీ పిలిచేలా చూడాల న్నారు. అనం తరం అహుడా కార్యా లయంలో ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించి అర్జీదా రుల నుంచి పలు అర్జీలను స్వీకరి ంచారు. అర్జీల పరి ష్కారా నికి తగిన చర్యలు తీసుకోవా లని సంబం ధిత అధికా రులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అహుడ డీఈ రేవంత్, ఈఓ అరుణ కుమారి, ఏఓ రవి చంద్రన్, ప్లానింగ్ అధికారి కేఎండి.ఇషాక్, ఎగ్జిక్యూట్ ఇంజినీర్ దుష్యంత్, జీపీఓ హరీష్ చౌదరి, సర్వేయర్ శరత్, తదితరులు పాల్గొన్నారు.

అహుడా సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్, వైస్ చైర్మన్‌లు

అక్రమ రవాణా వాహనాలపై ఏడీ దాడి

వార్త ప్రభావం

యాడికి(తాడిపత్రి), జనవరి29, ప్రభాతవార్త :

డోలమైట్‌ను, స్టీటైట్‌ను, ఇసుకను అక్రమంగా తరలిస్తున్న వాహనాలపై గురువారం గనులశాఖ ఏడీ ఓబుళరెడ్డి దాడులు నిర్వహించారు. గురువారం 'వార్త' దినపత్రికలో 'ఆగని దందా..అడ్డుకునే దమ్ముందా' అనే శీర్షికన వెలువ డిన కథనానికి స్పందించిన ఏడీ అక్రమంగా సాగుతున్న ఖనిజ రవాణాపై కన్నేశారు. కొండుపల్లి గనుల నుంచి డోలమైట్, స్టీటైట్ ఖనిజాలను, పెన్నా నది నుంచి ఇసుకను తరలిస్తున్న వాహనాలను ఆయన స్వాధీనం చేసుకొని స్థానిక పోలీసు స్టేషన్‌లో అప్పగించారు. డోలమైట్, స్టీటైట్‌ను తరలిస్తున్న మూడు వాహనాలకు బి ల్లులే లేవని, ఇసుక రవా ణా వాహనానికి కాలం చె ల్లిన బిల్లు ఉండటంతో నా లుగు వాహనాలను స్వా ధీనం చేసుకున్నామ ని, తగిన అపరాధ రును ము చెల్లించిన తర్వాత వాటిని విడుదల చేస్తామని ఏడీ తెలిపారు.

గనుల శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్న వాహనాలు

ప్రాంతాలకు అనువైన రకాల పంటలు సాగు చేసుకుంటే మంచిది

వివిధ రకాల వేరుశనగ పంటను పరిసిలించిన జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ఐఏఎస్

బత్తలపల్లి, జనవరి 29 ప్రభాత వార్త

రైతులు తమ ప్రాంతాలకు అనువైన వివిధ రకాల పంటలను సాగు చేయడం ద్వారా అధిక ఆదాయం పొందవచ్చునని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ సూచించారు. గురువారం మండలంలోని అప్రా చెరువు గ్రామంలో వీర నారప్ప, రామకృష్ణ, నారాయణ సాగుచేసిన వివిధ రకాల వేరుశనగ పంటను పరిశీలిం చారు. కలెక్టర్ రైతులు సాగుచేసిన కె 6,టి సి జీ ఎస్ 1694, గిరినార్4, కె 18 12 రకాలను పరిశీలిస్తూ రైతులు వివిధ రకాలు సాగు చేయడం ద్వారా ప్రాంతాలకు అనువైనటువంటి రకాలను ఎంపిక చేసుకోవడమే కాక వాటి యొక్క విస్తీర్ణాన్ని పెంచుకోవడానికి వీలవుతుం దన్నారు. దాని ద్వారా పంటలలో అధిక ఉత్పత్తులు, ఆదాయము పొందవ చ్చు అన్నారు.రైతులు వేరుశనగ సాగులో జిప్సం వాడకము, స్ప్రింక్లర్ ద్వారా నీటితడులు అందించడం వలన అధిక, నాణ్యమైన దిగుబడులు పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ వ్యవసాయ అధికారి కృష్ణయ్య, ఉద్యాన శాఖ అధికారి చంద్ర శేఖర్, ఏపీ సీడ్స్ జిల్లా మేనేజ రు సుబ్బ య్య, ప్రకృతి వ్య వసాయం జిల్లా మేనేజర్ లక్ష్మా నాయక్ ,ధర్మవరం సహాయ వ్యవసాయ సంచాల కులు లక్ష్మా నాయక్ బత్త లపల్లి వ్యవసాయ అధికారి ఓబిరెడ్డి , అప్రా చెరువు గ్రామ రైతులు పాల్గొన్నారు.

వేరుశనగ పంటను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

కలెక్టర్ స్వయంగా క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయడం ద్వారా ప్రభుత్వ సర్వీసులు మరింతగా రైతులకు చేరుతాయని రైతులు తమ హర్షం వెలిబుచ్చారు.

గాంధీజీ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తి దాయకం

రెండవ రోజు కొనసాగిన పాదయాత్ర సి డబ్ల్యూ సి సభ్యుడు రఘువీరారెడ్డి

మడకశిర టౌన్ జనవరి 29 ప్రభాతవార్త.

గాంధీజీ ఆశయాలు భావితరాలకు ఎంతో అవసరమని అతను చూపిన అహింస , సత్యాగ్రహం దేశ భవిష్యత్తుకు పునాది అని అలాంటి గాంధీజీ నిరంతరం స్మరిస్తూ అతని ఆశయాల అడుగుజాడల్లో నడవాలని సిడబ్ల్యూసి సభ్యుడు రఘువీరారెడ్డి పేర్కొన్నారు. గురువారం బుల్ల సముద్రం గ్రామం నుండి పాదయాత్రను రెండవ రోజు ప్రారంభించారు. ఈ పాదయాత్రలో సి డబ్ల్యూ సి మెంబర్ రఘువీరారెడ్డి తో కలిసి మాజీ రాజ్యసభ సభ్యుడు తులసి రెడ్డి మద్దతిస్తూ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా బుళ్ళ సము ద్రంలోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులకు గాంధీజీ ఆశయాలను వివరిం చారు.

గాంధీజీ ని ప్రపంచ దేశాలే శాంతి దూతగా అభివర్ణించి అతని స్ఫూర్తిని ఎంతోమంది దేశాలే కొనియాడుతున్నప్పుడు భారత దేశంలో గాంధీని తూలనాడడం సమంజసమేనా అని ఆయన ప్రశ్నించారు. మన తల్లిదండ్రులని దూషించినప్పుడు మనం ఏ విధంగా స్పందిస్తాము అదే విధం గా జాతిపితను అవమానించినప్పుడు కూడా అంతే స్థాయిలో స్పందించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. మీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తన సొంత డబ్బులతో కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దిన నేపథ్యంలో అతని సేవల్ని ఎవరైనా ప్రశ్నిస్తే మీరు ఖండిస్తారు కదా అదే విధంగా గాంధీజీని ఎవ్వరూ కూడా దేశం నుండి వేరు చేయలేరని అతని స్ఫూర్తి అతని త్యాగమే నేడు మనం స్వాతంత్రాన్ని అనుభవించగ లుగుతు న్నామని అతిపెద్ద ప్రజాస్వామ్యానికి అతను ఒక దిక్సూచి లాంటివాడని పేర్కొన్నారు అలాంటి గాంధీజీ చరిత్రను మనం మనము మన తరాలకు అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు నేడు గాంధీజీ ఔన్నత్యం చాటి చెప్పడం కోసమే తాను పాదయాత్ర చేపట్టానని గాంధీజీ పై రచించిన పుస్తకాలను కూడా విద్యార్థులకు ఉచితంగా అందిస్తానని కూడా పేర్కొన్నారు.అనంతరం ఆయన పాదయాత్ర ప్రారంభించినప్పుడు మహిళలు ఎంతో అభిమానంతో స్వాగ తం పలికారు అడుగున పూ లహారాలతో హారాలు హార తులతో స్వాగతం పలికారు రెండవ రోజు పాదయాత్ర ముగిసేటప్పటికీ సాయంత్రా నికి సేవ మందిరంకు చేరుకు న్నారు రఘువీరారెడ్డి తో పాటు అతని శ్రీమతి సునీత రఘువీర్, కుమార్తె అమృత్ కూడా పాదయాత్రలో పాల్గొ న్నారు ఈ పాదయాత్ర లో.కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి రామకృష్ణ యాదవ్.ఏఐసీసీ సభ్యుడు కేటీ శ్రీధర్.మాజీ ఎంపీ తలారి రంగయ్య. మండల కన్వీనర్ మంజునాథ్. డాక్టర్ రవి శంకర్.తదితరులు పాల్గొన్నారు.

కర్నాటక మార్కెట్‌లో భారీగా పెరిగిన కందుల ధర..!

- రాయచూరు మార్కెట్‌లో క్వింటాల్ గరిష్ట ధర రూ.9,780 - పంటను విక్రయించుకోవడానికి రాయచూర్‌కు వెళుతున్న రైతులు - ఫిబ్రవరి మోదటి వారంలో క్వింటాల్ రూ.10వేలు దాటే అవకాశం - ట్రాన్స్‌పోర్టు, ఇతరత్రా ఖర్చులు పోనూ లాభపడుతామంటున్న రైతులు

ఉరవకొండ, జనవరి 29 ప్రభాతవార్త

కర్నాటక మార్కెట్‌లో కందుల ధర భారీగా పెరిగింది. కందుల క్రయ విక్రయాలకు ప్రసిద్ధి అయిన రాయచూరు మార్కెట్‌లో గురువారం కందులు క్వింటాల్ ధర ఏకంగా 9,780 రూపాయలు పలికింది. రాష్ట్ర ప్రభుత్వం కం దుల క్వింటాల్‌కు 8,000 రూపాయలు మద్దతు ధర ప్రకటించి మండలానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేసిన కొనగోలు కేంద్రాల్లో మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా కొనగోలు చేస్తున్న విషయం తెలిసిందే. అయితే గడిచిన వారం రోజు ల్లోనే కర్నాటక మార్కెట్‌లో కందుల ధర ఒక్క సారిగా పెరిగి పోవడంతో ఉరవకొండ చుట్టుప్రక్కల ప్రాంతాలతోపాటు జిల్లాలోని వివిధ మండలాల రైతులు పంటను రాయచూర్ మార్కెట్‌కు తరలించి విక్రయించుకొంటున్నా రు. రాయచూరు మార్కెట్‌లో పెట్టిన నియమ నిబంధనలు, తేమశా తం తది తర అంశాలు పరిగణిలోకి తీసుకున్నా ఎంత లేదన్నా క్వింటాల్‌కు కని ష్టంగా 9,000 రూపాయల నుంచి గరిష్టంగా 9,500 రూపాయలు తగ్గకుండా విక్రయించుకోవచ్చని రైతులు చెబుతున్నారు. రాయచూర్ మార్కె ట్ లో ఫిబ్రవరి మోదటి వారానికల్లా గ్రేడ్ -1 కందులు క్వింటాల్ 10,000 రూ పాయలు దాటిని ఆశ్చర్యపో నవస రం లేదని పలువురు రైతులు చెబుతున్నా రు. సరుకును తీసుకొని మార్కెట్‌లో ని లువచేస్తే వ్యాపారులు వచ్చి పంట పరిశీలించి క్వాలిటీను బట్టి టెండర్ వేసి ధర నిర్ణయిస్తారని రైతులు చెబుతున్నారు. ఉరవకొండ ప్రాంతం నుండి రా యచూరు తీసుకెళ్లి పంటను విక్రయించడానికి క్వింటాల్‌కు 160 రూపాయ లు వరకు ఖర్చు వస్తోందని చెబుతున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కం దుల కొనగోలు కేంద్రాల్లో పంట వి క్రయించడం కంటే రాయచూర్ మార్కెట్ లో విక్రయించడం మేలని రైతులు అక్కడికే క్యూ కడుతుండటం విశేషం.

కందులు

యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, అక్షర ఆంధ్ర, ఏజెంట్ స్పేస్ డాక్యుమెంట్ల అప్లోడ్ వేగవంతం - జిల్లా ఇంచార్జి కలెక్టర్ సి.విష్ణు చరణ్

అనంతపురము కలెక్టరేట్ జనవరి 29 ప్రభాతవార్త

ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం ప్రజా సానుకూల అవగాహన, ఏజెంట్ స్పేస్ డాక్యుమెంట్ల అప్లోడ్, 175 ఎంఎస్ఎం ఈల ఏర్పాటు, డిస్పెన్సరీలు మరియు ఐ ఎం ఎస్ ఆసుపత్రుల నిర్మాణం కోసం భూమి కేటాయింపు , యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత స్పెషల్ సీస్ లు, కార్యదర్శులు తదితర ఉన్నతాధి కారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో ఇంఛార్జి జిల్లా కలెక్టర్ సి. విష్ణు చరణ్, జిల్లా రెవెన్యూ అధికారి ఎ.మలోల, మరియు సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే వేగవంతం చేయాలని, ఏజెంట్ స్పేస్ డాక్యుమెంట్ల అప్లోడ్ మరింత పురోగతి ఉండాలని, ప్రజలకు అందించే సేవలు ప్రజలు మెచ్చేలా ప్రజా సానుకూల స్పందన ఉండేలా పనితీరు ఉండాలని, ఐగాట్ కరమ్ యోగి సంబందించిన ఆన్లైన్ కోర్సులను ఆయా శాఖల అధికారులు తప్పనిసరిగా పూర్తి చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్న ఇంచార్జ్ కలెక్టర్

రేపు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పదవీ విరమణ

- నేడు ఒకరోజు ముందుగానే సన్మాన సభ

అనంతపురం న్యూటౌన్, జనవరి 29 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి పి.రమ ఈనెల 30వ తేదీ పదవీ విరమణ పొందుతున్నారు. 1991 లో ఫిబ్రవరి 28వ తేదీ ఎంప్లాయిమెంట్ ద్వారా గ్రేడ్ 1 లైబ్రేరియన్ గా ఉద్యోగం పొంది మొదటిసారి బాపట్లలో జాయిన్ అయ్యారు. అక్కడ మూడేళ్లు పనిచేశారు. 1995 జనవరిలో నెల్లూరుకు బదిలీ అయ్యారు. 2008మే 5 వరకు అక్కడే పని చేశారు. ఆ తర్వాత జూన్‌లో గెజిటెడ్ లైబ్రేరియన్‌గా పదోన్నతి తిరుపతి లోని రీజి నల్ లైబ్రేరియన్‌కు బదిలీ అయ్యారు. అక్కడే 2013 వరకు పని చేశారు. ఆ తర్వాత చిత్తూరు జిల్లా సెక్రెటరీగా బదిలీ అయ్యారు. ఆ తర్వాత 2019 ఆగస్టులో అనంతపురం జిల్లాకు బదిలీ అయ్యారు. అప్పటి నుండి ఇక్కడే పనిచేస్తూ ఈనెల 31వ తేదీ పదవీ విరమణ పొందు తున్నారు. ఉద్యోగ సర్వీసులో రెండుసార్లు ఉత్తమ జిల్లా సెక్రెటరీగా అవార్డు ను అందు కున్నారు. తాను అనంతపురం జిల్లాకు వచ్చిన తర్వాత రోడ్డంలో పెండింగ్ లో ఉన్న లైబ్రేరియన్ నిర్మాణాన్ని పూర్తి చేయించి ఓపెన్ చేయడం జరిగిం దన్నారు. అలాగే నార్పల, కనగానపల్లి లో కొత్త లైబ్రేరియన్ బిల్డింగ్ ను ఓపెన్ చేయించామన్నారు. ఉద్యోగులకు ప్రతినెల జీతాలు చెల్లించడానికి సెస్ బకాయిలను వసూలు చేయడం జరిగిం న్నారు. ఉన్నతాధికారుల అనుమతితో పనికిరాని పుస్తకాలను తీసి వేసామన్నా రు. తన ఉద్యోగ సర్వీస్‌లో తనకు ఇప్పట వరకు సహకరించిన ఉన్నతా ధికారులకు, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లు, చైర్మన్ లకు, లైబ్రేరి యన్లకు, ఉద్యోగులకు, పా త్రికేయులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఒకరోజు ముందుగానే సన్మాన సభ : జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమ ఈనెల 31వ తేదీ పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా ఒకరోజు ముం దుగానే శనివారము సన్మాన సభను ఏర్పా టు చేశారు. ఈ సన్మాన సభ జిల్లా కేంద్రంలోని మాసినేని గ్రాండ్‌లో ఉదయం 10:30 గంటలకు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా గ్రంథాలయ సంస్థ లైబ్రేరియన్లు ఏర్పాటు చేశారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమ

భీష్మ ఏకాదశిని పురస్కరించుకొని గురువారం యాడికి మండలం వీ. కొట్టాలపల్లి గ్రామంలో శివ భక్తులు భక్తిశ్రద్ధలతో గ్రామోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యాలు. పల్లకిని గ్రామంలోని అన్ని వీధుల్లో ఊరేగించి తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తి తో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

అభివృద్ధి పనులను తనిఖీ చేసిన పంచాయితీ రాజ్ డిఈ కృష్ణ జ్యోతి

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న అధికారులు

శింగనమల, జనవరి 29 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం వద్ద జరుగుతున్న పలు అభివృద్ధి పనులను గురువారం పంచాయితీ రాజ్ డిఈ కృష్ణ జ్యోతి ఎంపిడిఓ భాస్కర్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ.. అభివృద్ధి పనులు వేగవంతంగా చేయాలని, నాణ్యతలో రాజీ పడకుండా పనులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కారా ్యల యం పరిపాలన అధికారి నాగభూషణం రెడ్డి, కాంట్రాక్టర్ దండు సతీష్, వర్క్ ఇన్స్పెక్టర్ అనిల్‌కుమార్‌రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

చోలే మర్రి గ్రామంలో అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట.

గ్రామస్తులు బంధువులతో కిక్కిరిసిన జనం - నాయకులను మేళతాళలతో ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు.

రొద్దం. జనవరి 29 ప్రభాతవార్త.

మండల పరిధిలోని చోలేమరి గ్రామంలో అభయాంజనేయ స్వా మి విగ్రహ ప్రతిష్టకు గ్రామ ప్రజలు బంధువులు అన్ని పార్టీల నాయ కులు పెద్ద ఎత్తున తరలిరావడంతో ఆ గ్రామం జనంతో కిక్కిరిస పోయింది రెండు రోజుల నుండి అభయాంజనేయ స్వామి దేవాల యంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం 5 గంటలకే ఆంజన ేయ స్వామి విగ్రహానికి ప్రాణప్రతిష్ట నిరీక్షణ దేను దర్శనము 8 గంటలకు పంచామృతాభిషేకము పుష్పాలంకరణ మహాగణపతి హోమం నవగ్రహ హోమాలు మృత్యుంజయ హోమం శివ పార్వతి హోమం ధ్వజస్తంభ ప్రాణ ప్రతిష్ట అంతేకాకుండా మహా పూర్ణాహుతి గోపుర కలశ కుంభాభిషేకం జరిపించడం జరిగింది ఈ సందర్భంగా తెదేపా నాయకులు మంత్రి సవిత భర్త వెంకటేశ్వరరావు మాధవ నాయుడు నరహరి చిన్నప్పయ్య చంద్రమోళి జివిపి నాయుడు వెంకటరామిరెడ్డి రొద్దం నరసిం హులు టైలర్ ఆంజనేయులు యు నరసింహులు వీరాంజనేయులు శ్రీనాథ్ చౌదరి పవన్ అరుణ్ కుమార్ రెడ్డి లను కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు జరిపించి అనంతరం పూలమాలలువేసి సత్కరించడం జరిగింది. అంతేకాకుండా పార్లమెంట్ సభ్యుడు బి.కె పార్థసారథి తనయుడు బి కే సాయి కళ్యాణ్ మాజీ మంత్రి శంకర్ నారాయణ ఎమ్మెల్సీ మంగమ్మ ను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.

పూజా కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి భర్త వెంకటేశ్వరరావు.

తెదేప నాయకులను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు.

టిడిపి నుంచి పలువురు వైసిపిలోకి చేరిక

శింగనమల, జనవరి 29 ప్రభాతవార్త

మండల పరిధిలోని నిదనవాడ గ్రామానికి చెందిన పలువురు టిడిపి నాయకులు బుధవారం తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని చేరారు. జిల్లా కేంద్రంలో వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి తరిమెల వంశీగోకుళ్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి సాకే శైలజానాథ్‌లు వీరికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ నుంచి చింతం రెడ్డి, పెద్దిరెడ్డి, బసిరెడ్డి రామకృష్ణరెడ్డి వైఎస్ఆర్‌సిపి తీర్థం పుచ్చుకు న్నారు. ఈ కార్యక్ర మంలో వైఎస్ఆర్ సిపి మండల కన్వీ నర్ పరందామ రెడ్డి, గ్రామ సర్వ ంచు ఎంపిటిసి, పలు వురు వైఎస్ ఆర్‌సిపి నాయ కులు పాల్గొన్నారు.

: వైసిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న అనంత వెంకటరామిరెడ్డి

పి.ఆర్.సి. కమిటీని వెంటనే వేయాలి - ఎస్‌టియు నాయకులు

అనంతపురం న్యూటౌన్, జనవరి 29 ప్రభాతవార్త

ఎస్‌టియు జిల్లా కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణారెడ్డి ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు మాట్లాడుతూ..ఎస్‌టియు రాష్ట్ర పిలుపు మేరకు12వ పి.ఆర్.సి. కమిటీ ఏర్పాటు,30 ఐ.ఆర్. మంజూరు,4 డి.ఏ.బకాయిల చెల్లింపు, సి.పి.ఎస్ రద్దు,పాత పెన్షన్ అమలు, పదవీవిరమణ అనంతరం మరుసటి రోజునే పెన్షన్ సౌలభ్యాలు చెల్లించాలి. తదితర మేనిఫెస్టో హామీల అమలు కోరుతూ దశల వారీ పోరాట కార్యక్ర మాన్ని విజయవంతం చేసి మరియు కరపత్రాలు పంపిణీ చేసి, సమస్యల సాధన కొరకు చేసే పోరాటంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బి.సూర్యుడు, రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు రాజశేఖర్ రాష్ట్ర మున్సిపల్ కన్వీనర్ తీ. ఫణి భూషణ్ జిల్లా ఆర్థిక కార్యదర్శి మల్లికార్జున, ఏపీ మోడల్ స్కూల్ జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, ఎస్‌టియు నాయకులు మురళీకృష్ణ. రామకృష్ణ.నాగేంద్ర. వెంకటేష్. వెంకటపతి. భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.